# వైఎస్ఆర్-అన్నమయ్య



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



మంగళవారం 29 ఏప్రిల్ 2025


## డీసీసీ బ్యాంక్ చైర్మన్‌గా సూర్యనారాయణరెడ్డి



**బద్వేలు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :**

అట్లూరు మండలానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు మంచూరు సూర్యనారాయణరెడ్డి డీసీసీ బ్యాంక్ చైర్మన్‌గా నియమితులయ్యారు. ఈమద్యకాలంలో ప్రభుత్వం వరుసగా నామినేటెడ్ పదవులు ఇస్తున్న నేపథ్యంలో కడపజిల్లా బద్వేలుకు డీసీసీ బ్యాంక్ చైర్మన్‌ను ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ సూర్యనారాయణరెడ్డిని ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ కోసం అహర్నిషలు శ్రమించి కష్టకాలంలో పార్టీని ముందుకు తీసుకెళ్లిన నేపథ్యంలో పార్టీ సూర్యనారాయణరెడ్డిని గుర్తించడం పట్ల నాయకులు, కార్యకర్తలలో సంబరాలు మిన్నంటాయి. మాజీ విజయమ్మ, నియోజకవర్గ సమన్వయకర్త రితేష్‌రెడ్డిలు ,సూర్యనారాయణరెడ్డికి మంచి పదవి ఇవ్వాలని పార్టీని ముందుకు తీసుకెళ్లడమే కాకుండా నియోజకవర్గ స్థాయిలో పార్టీకోసం పనిచేస్తున్నారని అధిష్టానానికి తెలపడంతో ఆయనకు గౌరవమైన స్థానం కల్పించారని స్థానిక నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నియమితులైన చైర్మన్ సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ అధిష్టానం నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇచ్చిన బాధ్యత సక్రమంగా నిర్వహిస్తానని తెలిపారు. అంతేకాకుండా తన పదవికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువనేతలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### సమ్మర్ కోచింగ్ క్యాంప్ ను

## సద్వినియోగం చేసుకోండి

**వాల్మీకిపురం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త**

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో మే 1వ తేది నుంచి 31వ తారీఖు వరకు నిర్వహించే ఉచిత బాస్కెట్ బాల్ సమ్మర్ కోచింగ్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని బాస్కెట్బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చింతల శ్రీధర్‌రెడ్డి తెలిపారు నిత్యం ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు సాయంత్రం 4:30 గంటల నుంచి రాత్రి 7గంటల వరకు శిక్షణా తరగతులు ఉంటాయని జిల్లా కార్యదర్శి రవిచంద్ర తెలిపారు. శిక్షణలో పాల్గొనే విద్యార్థులకు ఉచితంగా ఉదయం, సాయంత్రం వేళల్లో పౌష్టికాహారం అందిస్తామన్నారు శిక్షణా తరగతులలో మహిళా కోచ్లు లేనందున శిక్షణ అబ్బాయిలకు మాత్రమేనని తెలిపారు. ఈ అవకాశాన్ని అబ్బాయిలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు శిక్షణా తరగతులకు కోచ్లుగా ఆంజినేయులు, కేశవ, అఫ్రోజ్, యూసఫ్, భానుప్రకాష్ తదితరులు వ్యవహరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులురెడ్డి, విశ్వనాథరెడ్డి, నరసింహ శాస్త్రి, చంద్రమోహన్, సాయిభార్గవ్, హేమంత్యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వెంచర్లలో సరైన వసతులు శూన్యం

**హైటెన్షన్ వైర్ల కిందనే ప్లాట్లు**

**లే అవుట్‌లో ఖాళీ జాగా ఉన్నా వెంచర్‌లో కనపడని వైనం**

**ప్రహరీగోడ లేకపోవడంతో భద్రత లేని వెంచర్లు**

**కుడా అనుమతి ఇచ్చేదొకటి - వెంచర్‌లో ఉండేది మరొకటి**





**బద్వేల్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :**

బద్వేలు పట్టణం రోజురోజుకు విస్తరించి జనాభా పెరగిపోవడంతో ఇదే అవకాశంగా భావించిన కొంతమంది రియల్టర్లు వెంచర్ల ద్వారా ప్రజలకు ఆశచూపి లక్షలు రూపాయలు పెట్టించి సరైన భద్రత లేని స్థలాలలను కట్టబెడుతున్నారు. అధికారులు కూడా అనుమతుల విషయంలో చూసి చూడనట్లు ఉండడం వలన రియల్టర్లకు కాసుల పండుగ కురుస్తోంది. బద్వేలు- నెల్లూరు హైవే పై ఈ మధ్య కాలంలో అనేక వెంచర్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. వీటికి సరైన వసతులు లేకపోవడంతో లబ్ధిదారులు లక్షలు ఖర్చుపెట్టినా ఫలితం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గోపవరం మండలం, గోపవరం గ్రామ సర్వే నెంబరు 126,127/1లోదాదాపు 20 ఎకరాలకు సంబంధించి కుడా అనుమతితో లే అవుట్లు వేసి వెంచర్లు వేశారు. ఈ వెంచర్లు హైటెన్షన్ వైర్లు ఉన్నప్పటికీ వాటికింద ఎలాంటి ప్లాట్లు వేయకుండా హైటెన్షన్ వైర్లకు అటు, ఇటు 50 అడుగులు వదల వలసి ఉండగా ఒక్క సెంటు స్థలం కూడా వదలకుండా వాటికిందనే ప్లాట్లు వేసి క్రయ విక్రయాలు జరుపుతున్నారు. ఇదంతా అధికారులకు తెలిసి జరుగుతుందా, తెలియక జరుగుతుందా తెలియదు కానీ కుడా అధికారులు మాత్రం వెంచర్లకు లే అవుట్లు వేసుకోవాలని అనుమతులు ఇస్తుంటే వీరు మాత్రం వారికి నచ్చినట్లు అధికారులను తప్పు దోవ పట్టించి ప్రజలను మభ్యపెట్టి వెంచర్లు వేయడం వలన లక్షలు పెట్టి వాటిని కొన్న ఆవేదన చెందే పరిస్థితి ఏర్పడుతుంది. ముఖ్యంగా వెంచర్లకు ప్రహరీగోడ కట్టాలని ఉన్నా, ఇంతవరకు ఈ వెంచర్లకు ప్రహరీ గోడ కట్టకపోగా పక్కనున్న వెంచర్లకు అనుమతి ఇచ్చినట్లుగా రెండింటి మధ్యలో ఖాళీ స్థలాలున్నాయి. ప్రధానంగా 20 ఎకరాల వెంచర్‌లో 10 శాతం అంటే 2 ఎకరాలు ఖాళీ స్థలం ప్రజా అవసరాలకు చూపించాల్సి ఉన్నప్పటికీ తుంగలో తొక్కారు. 2 కరాలకు సంబంధించిన స్థలం ఒకే ప్రాంతంలో చూపిస్తూ వెంచర్లు వేయకముందే ఆ ప్రాంతంలో ప్రజా అవసరాలకు అవసరమైన ఏర్పాట్లు చేయాల్సి ఉన్నప్పటికీ ఇంతవరకు చేయలేదు. వెంచర్లు మాత్రం వేగంగా రహదారులు నిర్మించుకుని ఇప్పటికీ 10 ఎకరాలకు పైగా క్రయ, విక్రయాలు జరిపినట్లు సమాచారం. అక్కడ కొనుగోలు చేసిన అనేకమంది ఈ వెంచర్‌పై పలు అనుమానాలు వ్యక్తంచేస్తూ సరైన వసతులు లేవని , చెప్పిన ప్రకారం, లే అవుట్ ప్రకారం కనపడడం లేదని లబోదిబోమంటున్నారు. స్థానిక అధికారులు కూడా వెంచర్ యజమానులతో కమ్మక్కైనట్లు సమాచారం. దీనికితోడు కుడా ఇచ్చిన అనుమతులు పూర్తిస్థాయిలో కనపడడం లేదని, గత ప్రభుత్వంలో కొంతమంది నాయకుల ద్వారా ఈ విద్యను ముందుకు తీసుకెళ్లినా ప్రభుత్వం మారాకా కూటమి ప్రభుత్వంలోని మరికొంతమంది పెద్దలతో అనుమతిలేని, వసతులు లేని వెంచర్లను ప్రజలకు కట్టబెడుతుంటే అధికారులు మాత్రం చూసిచూడనట్లు వ్యవహరించడంపై లబ్ధిదారులు భగ్గుమంటున్నారు. ఈ వెంచర్‌లో అన్ని వసతులు కల్పించేంతవరకు క్రయవిక్రయాలు జరపరాదని, హైటెన ్షన్ వైర్లకింద విక్రయాలు జరిపితే భవిష్యత్తులో అక్కడ ఇళ్లు నిర్మంచుకుంటే అనేకమంది ప్రాణాలకు భద్రత ఉండదని, అలాగే రక్షణ కూడా కరువవుతుందని దీనిపై అధికారులు తనిఖీలు చేసి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. ఇప్పటికే ప్లాట్లు కొనుగోలు చేసిన లబ్దిదారులకు వెంచర్ యజమానులకు మధ్య వసతుల గురించి గొడవలు జరిగినట్లు సమాచారం. అధికారులు ప్రజలకు భద్రత కల్పించాలే తప్ప యజమానులకు లోబడి పనిచేస్తే ఇలాంటి వెంచర్లు ప్రజల జీవితాలతో చెలగాటమాడుతాయని ఇప్పటికైనా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న వెంచర్లు దృష్టిపెట్టకపోతే భవిష్యత్తులో జరిగే పెనుప్రమాదాలకు అధికారులే సమాధానం ఇవ్వలసి ఉంటుందని పలువురు హెచ్చరిస్తున్నారు.

### ప్రజల సమస్యలను

## బాధ్యతగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



**రాయచోటి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్‌గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా సంయుక్త కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మధుసూదన రావు, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, ఎస్ డి సి రాఘవేంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అర్జీల పట్ల అధికారులు సత్వరమే స్పందించాలి



**కడప, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :**

ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన స్పందించి నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా రెవెన్యూ విశ్వేశ్వర నాయుడు అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సభాభవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్)లో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు డిప్యూటీ కలెక్టర్ల లతో కలిస ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను నాణ్యతతో పరిష్కార నివేదికలు పంపాలన్నారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు.. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని.... ..ఒంటిమిట్ట మండలం నరవకాటిపల్లె గ్రామం నుండి షేక్ గఫార్ రహిమాన్ ఇంటి స్థలానికి ప్రొసెసింగ్ సర్టిఫికెట్ కోరుతూ జిల్లా రెవెన్యూ అధికారికి అభ్యర్తించారు. కమలాపురం మండలం అప్పాయపల్లె నుండి ఎం. మునీర్ అహ్మద్.. సర్వే నెం. 847/త్రి లోని 4.79 ఎకరాల భూమి... రెవెన్యూ ఆన్ లైన్ రికార్డుల్లో. ఇండోమెంట్ భూమిగా చూపిస్తోందని, రికార్డులను సవరించి న్యాయం చేయాలని డిఆర్వోకు నిన్నవించారు. కడప నగరం ప్రకాష్ నగర్ కు చెందిన టి. నారాయణ రెడ్డి.. తనకు చెందిన ఇంటి స్థలాన్ని ఇతరులు ఆక్రమించి, అక్రమంగా గేటును కూడా ఏర్పాటు చేశారని అధికారులు కల్పించుకుని న్యాయం చేయా ల్రని.. డిఆర్వోకు అభ్యర్తించారు. సికె దిన్నె మండలం మామిళ్లపల్లెకు చెందిన కృష్ణా రెడ్డి.. తనకు ఎలాంటి భూమి సంబంధిత ఆస్తులు లేవని, కానీ ఆన్లైన్.లొంతనపెరు మీద భూమి ఉన్నట్లు చూపుతోందని, తద్వారా తన కిమారుడికి ప్రభుత్వ ఉపకార వేతనం.అందకుండా పోయిందని.. ఆన్ లైన్ లో తనపేరుతో ఉన్న రికార్డు వివరాలను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు శ్రీనివాసులు, వెంకటపతి, జెడ్పి సీఈవో ఓబులమ్మ, మెప్మా పీడి కిరణ్ కుమార్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దచెప్పలి ఎల్లమ్మ తిరునాళ్ల మహోత్సవాలు

**- పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డి**



**పెండ్లిమర్రి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:**

కమలాపురం మండలం పెద్దచెప్పలి ఎల్లమ్మ తిరునాళ్ల మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ నెల 23వ తేదీ నుంచి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం సీనియర్ వృషభరాజములతో బండలాగుడు పోటీలను ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి ప్రారంభించారు. ఆలయ కమిటీ చైర్మన్ తోట రవీంద్రలు చెప్పలి ఎల్లమ్మ తిరునాళ్ల మహోత్సవాన్ని విజయవంతంగా చేసిన భక్తులకు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్ తోట రవీంద్రను 10వ తరగతి పూర్వ స్నేహితులు ఘనంగా సన్మానించారు.

## నామినేట్ పదవుల్లో సామాజిక సమతూకం

**అన్నమయ్య జిల్లాకు డిసిఎంఎస్ చైర్మన్ కడప జిల్లాకు డిసిసిబి చైర్మన్ పదవులపై లోకేష్ బ్రాండ్**

**రాజంపేట అర్బన్ ఏప్రిల్ 28 ప్రభాతవార్త**

ఉమ్మడి కడప జిల్లాలో నామినేట్ పదవుల నియామకంలో తెలుగుదేశం పార్టీ అధిష్టానం సామాజిక సమతుకం పాటించింది. జిల్లాలో ప్రతిష్టాత్మకమైన డిసిసిబి చైర్మన్ పదవి కడప జిల్లాకు దక్కగా డీసీఎంహెచ్ చైర్మన్ పదవి అన్నమయ్య జిల్లాకు దక్కింది. ఒకటి బద్వేల్ కు, మరొకటి రైల్వేకోడూరు నియోజకవర్గానికి దక్కింది. రెండు పదవుల ఎంపికలో కూడా రాష్ట్ర మంత్రి లోకేష్ బ్రాండ్ స్పష్టంగా కనిపించింది. వీరి వివరాల్లోకి వెళితే.. డిసిసిబి చైర్మన్గా ఎంపికైన ఎం సూర్యనారాయణ రెడ్డి బద్వేల్ నియోజకవర్గం మండల కేంద్రమైన అట్లూరు కు చెందిన క్రియాశీలక నేత. లోకేష్ యువగలం పాదయాత్రలో నియోజకవర్గ పర్యటనలో యువనేతతో మమేకమయ్యారు. జిల్లాలో పాదయాత్ర ముగిసే వరకు ఆయన వెంట నడిచారు. మరోవైపు అట్లూరు మండలంలో కూడా క్రియాశీలకంగా పని చేశారు. ఫలితంగా సూర్యనారాయణరెడ్డిని డిసిపి చైర్మన్ పదవి వరించింది. సూర్య నారాయణ రెడ్డిఎంపిక పట్ల బద్వేల్ లో ఆనందోత్సవాలు వ్యక్తమయ్యాయి. పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి పార్టీ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. మరో ఇప్పుడు రైల్వే కోడూరు నియోజవర్గం రైల్వే కోడూరు మండలం సెట్టిగుంటకు చెందిన ఎర్రగుండ్ల జయప్రకాష్ కూడా లోకేష్ యువగలం పాదయాత్రలో క్రియాశీలకంగా పని చేశారు. పాదయాత్రలో దాదాపు లోకేష్ తో కలిసి తిరగడం కలిసి వచ్చింది. దీనికి తోడు బలిజ సామాజిక వర్గానికి చెందిన వాడు కావడం, ఆయన నియామకానికి అసెంబ్లీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి కూడా అండగా నిలవడంతో జయప్రకాష్ కు డీసీఎం చైర్మన్ పదవి దక్కింది. వృత్తి రీత్యా జయప్రకాష్ రైల్వే కాంట్రాక్టర్ కాంట్రాక్టర్. గత కాంగ్రెస్ హయాంలో రైల్వే కోడూరు నుంచి బ్రహ్మానందరెడ్డి డిసిసిబి చైర్మన్గా పనిచేశారు. ఇప్పుడు డీసీఎం చైర్మన్ పదవి ఆ నియోజకవర్గానికి దక్కడంతో అటు తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో,ఇటు జనసేన శ్రేణుల్లోనూ ఆనందం వ్యక్తమవుతోంది.





## క్రీడలతో తమ గుర్తింపు సాధించాలి

**టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రవితేజరెడ్డి**



**వేంపల్లె: ఏప్రిల్ 28 (ప్రభాత వార్త):**

క్రీడలతో యువత తమ గుర్తింపు సాధించుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రవితేజరెడ్డి, కన్వీనర్ రామమునిరెడ్డి లు అన్నారు. సోమవారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నాగిశెట్టి సునీల్ ఆధ్వర్యంలో వేంపల్లె ప్రీమియర్ లీగ్ 4 క్రికెట్ టోర్నమెంట్ పోటీలను వారు ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులతో కరచాలనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు ప్రతి ఒక్కరికీ ఎంతో ముఖ్యమని, దీంతో మానసిక ఒత్తిడి, క్రమశిక్షణ, అంకిత భావం పెరుగుతాయని చెప్పారు. అలాగే క్రీడలతో తమ ప్రతిభను చూపాలని కోరారు. ఈ ప్రీమియర్ లీగ్ పోటీల్లో పది జట్లు పాల్గొనేందుకు వచ్చాయి. గెలుపొందిన జట్లకు ప్రథమ, ద్వితీయ ప్రైజ్ మనీ అందించనున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షుడు వీరభద్ర, నాయకులు వేమాకుమార్, మహమ్మద్, మడక శ్రీను, పీరా తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సరఫరాలో అంతరాయం.

**చిట్వేలి, ఏప్రిల్ 28, ప్రభాత వార్త:**

చిట్వేలి గ్రామంలో మారమ్మ గుడి ఆలయం వద్ద ప్రధాన మంచినీటి పైపులైన్ మరమ్మత్తులు కారణంగా నేడు అనగా మంగళవారం ఉదయం 11 గంటల వరకు మంచినీటి సరఫరా నిలిపివేయునట్లు గ్రామ ఉపసర్పంచ్ చౌడవరం ఉమామహేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కారణంగా సోమవారం మంచినీటి సరఫరాను రాత్రి 7 గంటల వరకు కొనసాగించినట్లు తెలిపారు. ఈ ఇబ్బందిని గుర్తించి గ్రామ ప్రజలు సహకరించాలని ఉప సర్పంచ్ కోరారు.

## లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు చమర్తికి ఆహ్వానం



**రాజంపేట అర్బన్ ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

రాజంపేట మండలం భువనగిరి పల్లి లో వెలసిన శ్రీ భువనగిరి లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవ వేడుకలకు రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు కి మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసయ్య ఆధ్వర్యంలో నిర్వాహకులు ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 10వ తేదీ నుండి 14వ తేదీ వరకు జరిగే బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని, 13వ తేదీన కళ్యాణ మహోత్సవం జరుగుతుందనితెలిపారు . ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ తప్పని సరిగా స్వామి వారి వేడుకలకు హాజరవుతానని,రాజంపేట కు మంచి పేరుతో పాటు ఆధ్యాత్మికత వచ్చేలా వేడుకలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మన్నేరు లక్ష్మీ నరసయ్య, మల్లెం సుబ్బయ్య, నల్లంశెట్టి రఘుపతి, ముత్యాల తేజ పాల్గొన్నారు.

## డీసీసీ బ్యాంక్ చైర్మన్‌గా సూర్యనారాయణరెడ్డి

## ఎంపికపై సంబరాలు జరుపుకున్న నాయకులు

**బద్వేలు అర్బన్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :**

టీడీపీ సీనియర్ నాయకులు మంచూరు సూర్యనారాయణరెడ్డి డీసీసీ బ్యాంక్ చైర్మన్‌గా ఎన్నికైన నేపథ్యంలో నాయకులు, కార్యకర్తలు బద్వేలులో బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అధిష్టానం గుర్తించి సూర్యనారాయణరెడ్డి పదవి ఇవ్వడంపట్ల బద్వేలులో సంబరాలు మిన్నంటాయి. నాలుగురోడ్ల కూడలిలో బాణాసంచా పేల్చి కేక్ కట్‌చేశారు. వీరిలో జహంగీర్‌బాష, లకిడి విజయభాస్కర్, తుడిమెళ్ల వెంకటసుబ్బయ్య, మాచనూరు కృష్ణారెడ్డి, రైల్వే కాంట్రాక్టర్ శ్రీనివాసులరెడ్డి, నరసారెడ్డి, పెద్ద ఎత్తున బద్వేలులో బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. వీరితోపాటు అనేకమంది నాయకులు, కార్యకర్తలు సూర్యనారాయణరెడ్డికి శుబాకాంక్షలు తెలిపారు. బద్వేలుకు ఇంత గౌరవమైన స్థానం కల్పించడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, మంత్రి నారాలోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రంలో శాంతి భద్రతలు అధ్వాన్నం సిఎం గారూ!

**వేంపల్లి : ఏప్రిల్ 28 (ప్రభాతవార్త):**



రాష్ట్రం లో శాంతి భద్రతలు అధ్వాన్నం గా తయారయ్యాయని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి విరుచుకు పడ్డారు. సోమవారం వేంపల్లిలో మీడియా సమావేశం లో మాట్లాడుతూ రాష్ట్రం లో శాంతి భద్రతలు నానాటికీ తీసికట్టు నాగం భట్లు అన్నట్లు తయారయ్యాయన్నారు. ఆడవాళ్ళకు, మగ వాళ్లకు, హిజ్రాల కు ఎవ్వరికీ రక్షణ లేదు. వేట కొడవళ్ళు వీరవిహారం చేస్తున్నాయ్. మద్యం, డ్రగ్స్, గంజాయి,జూదం,బెట్టింగులు విచ్చలవిడిగా సాగుచున్నాయ్. నిన్న ఆదివారం పట్టపగలు కర్నూల్ జిల్లా, ఆలూరు అసెంబ్లీ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త,మాజీ జెడ్ పి టి సి సభ్యులు చిప్పగిరి లక్ష్మి నారాయణను టిప్పర్ తో డీ కొట్టి వేట కొడవళ్ళతో నరికి చంపారు. ఏప్రిల్ 22 న ప్రకాశం జిల్లా,నాగులుప్పలపాడు మండలం,అమ్మనబ్రోలు కు చెందిన టిడిపి నేత వీరయ్య చౌదరిని ప్రత్యర్థులు చంపారు. 11.3.2025 న విజయనగరం జిల్లా లో దేవి అనే ఒక స్త్రీ ని ఒక యువకుడు మద్యం మత్తులో జుట్టు పట్టుకొని లాగాడు. 822025 న ప్రకాశం జిల్లా దొనకొండ మండలం,ఇండ్ల చెరువు గ్రామం లో మద్యం మత్తులో మరియ దాస్ తన తండ్రి యేసును రంపం తో కోసి చంపాడు. 24.1.2025 న ఆలూరు మండలం,అరికెర గ్రామం లో ఫీల్డ్ అసిస్టెంట్ ఈరన్నను కండ్లల్లో కారం చల్లి వేట కొడవళ్ళతో నరికి చంపారు. 6.1.2025 న పులివెందుల నియోజకవర్గం, తొండూర్ మండలం, తుమ్మల పల్లి గ్రామానికి చెందిన గంగాధర్ రెడ్డి మద్యం మత్తులో భార్య శ్రీలక్ష్మీని ,కుమార్తె గంగోత్రిని నరికి చంపాడు. ఇలా చెప్పుకుంటూ పోతే కొండవీటి చాంతాడు అవుతుంది. నేర చరిత్ర గల ఎమ్మెల్యే లలో ఆంధ్ర ప్రదేశ్ నెంబర్ 1 స్థానం లో ఉంది.79 శాతం మంది లీలితి లకు నేర చరిత్ర ఉంది. పరిస్థితి ఇలా వుంటే అంతా బాగుంది,స్వర్ణాంధ్ర,సంతోష ఆంధ్ర,సంపద ఆంధ్ర అంటూ ముఖ్య మంత్రి డైలాగులు చెబుతున్నారు. ఇప్పటికైనా డైలాగులు మానుకొని,అమరావతి భజన తగ్గించుకొని శాంతి భద్రతల మీద దృష్టి సారించాలని తులసి రెడ్డి సూచించారు. లక్ష్మి నారాయణ ను చంపిన వారిని పట్టుకొని చట్టపరంగా శిక్షించాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.

## వాసవిమాత పాదాలకు పాలాభిషేకం

**వేంపల్లె : ఏప్రిల్ 28 (ప్రభాత వార్త):**



అఖిల భారత పెనుగొండ శ్రీవాసవిమాత పాదాలకు పాలాభిషేకం నిర్వహించినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు టి.చంద్రశేఖర్ అన్నారు. సోమవారం స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో సత్యసాయి జిల్లా పెనుగొండ ప్రాంతం నుంచి విచ్చేసిన శ్రీ వాసవి మాత ఉత్సవ అమ్మ వారు, అమ్మవారి పాదుకలకు వేద మంత్రోచ్చరణ, భక్తి శ్రద్ధలతో పాలాభిషేకం చేశారు. ఉత్సవ అమ్మవారికి మంగళ వాయిద్యాలు, బాణసంచాలతో ఘన స్వాగతం పలికారు. అర్చకుడు ప్రసాద్ శర్మ నేతృత్వంలో పాలాభిషేకం అనంతరం పాదుకలను పుష్పాలతో అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో అమ్మవారి పారాయణం, లలితసహస్ర నామాలు పటించారు. అలాగే ఆర్యవైశ్య మహిళలు ఒడిబియ్యం పోశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు, మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగేశ్వరమ్మ, తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## పుస్తక పఠనంపై శ్రద్ధ వహించాలి

**వాల్మీకిపురం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :**



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

విద్యార్థులు చిన్న వయస్సు నుంచినే పుస్తక పఠనంపై శ్రద్ధ చూపాలని, పుస్తక పఠనంతో పోటీ పరీక్షల్లో విజయాలను సొంతం చేసుకోవచ్చునని స్థానిక జడ్పీ ఉన్నతపాఠశాల హెచ్ ఎం శ్రీదేవి అన్నారు. సోమవారం స్థానిక గ్రాంథాలయంలో వేసవి శిక్షణా తరగతులను హెచ్ఎం జ్యోతి ప్రజ్వళన చేసి ప్రారంభించారు. అనంతరం గ్రంథాలయాధికారి రమాపతి మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా 41 రోజుల పాటు వేసవి శిక్షణా తరగతులను ప్రారంభించామన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థిని, విద్యార్థులకు పఠనా నైపుణ్యాన్ని పెంపొందించడం, క్విజ్, ఆటల పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించి విద్యార్థుల ప్రతిభను వెలకితీస్తామన్నారు. ఈ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు క్రిష్ణప్ప, సచివాలయ అధికారి రెడ్డిసుప్రియా విద్యార్థులు పాల్గొన్నారు.

## రూ.5లక్షలు ఆర్థిక సాయం

**జమ్మలమడుగు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:**



పెద్దముడియం మండలం సుద్దపల్లె గ్రామానికి చెందిన దమరుకుల అనూష ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందింది. ఈమె తెదేపా సభ్యత్వ నమోదు చేయించుకున్నారు. కార్యకర్త కుటుంబాన్ని ఆదుకోవాలని సీఎం నారా చంద్రబాబు నాయుడకు, నారా లోకేష్‌కు సమాచారం తెలపడంతో ఇన్సూరెన్స్ కంపెనీతో మాట్లాడి గతంలో రూ.2లక్షలు ఉన్న ప్రమాద బీమాను రూ.5లక్షలకు పెంచి తెదేపా ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి చేతుల మీదుగా చెక్కును మృతురాలి భర్తకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, దేవగుడి నాగేశ్వర్‌రెడ్డి, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన భూపేష్‌రెడ్డి

**జమ్మలమడుగు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:**



జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని కూరగాయల మార్కెట్ నందు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జమ్మలమడుగు నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామి రెడ్డి కమిషనర్‌తో కలిసి సోమవారం ప్రారంభించారు. అలాగే మార్కెట్‌ను సందర్శించడంతో వ్యాపారులు సమస్యలు పరిష్కరించాలని కోరారు. స్పందించిన వారు పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాస్టర్లకు గౌరవ వేతనం

**జమ్మలమడుగు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:**

జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని ఆర్‌సీఎం చర్చి నందు పాస్టర్లను గౌరవించి ప్రేమించి వారికి గౌరవ వేతనం అందజేసినది ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అని ఆయనకు కృతజ్ఞతలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ పాస్టర్ల సమావేశానికి జమ్మలమడుగు నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, రాష్ట్ర క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు స్వామిదాసు, రాష్ట్ర క్రిస్టియన్ సెల్ ఉపాధ్యక్షులు రమేష్‌రెడ్డి, తెదేపా క్రిస్టియన్ సెల్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## బద్వేలు న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

**కడప లీగల్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:**

జుమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో ఈ నెల 22న పర్యాటకులపై కొంత మంది మతోన్మాద తీవ్రవాదులు దాడులు చేసి వారిని మతం అడిగి మరీ అత్యంత కిరాతకంగా చంపడాన్ని నిరసిస్తూ బద్వేలు న్యాయవాదులు మతోన్మాద తీవ్రవాద చర్యలకు వ్యతిరేకంగా సోమవారం నిరసన ర్యాలీ చేశారు. ఈ నిరసనలో న్యాయవాదుల సంఘం ప్రెసిడెంట్ డీవీఎస్ఆర్ కృష్ణ, జనరల్ సెక్రటరీ యూ.మురళీకృష్ణ, సీనియర్ న్యాయవాదులు బ్రహ్మారెడ్డి, రాజేశ్వరరావు, ప్రదీప్‌కుమార్ పవార్, ఈసీ ఓబుల్‌రెడ్డి, సూర్య నారాయణరెడ్డి, సురేష్‌బాబు, శ్రీధర్ నాయుడు, బొల్లు భాస్కర్, దామోదర్, పోలు ప్రవీన్, పోలు రేవంత్, నూతి శ్రీనివాసులు, రమణారెడ్డి, విజయ్‌కుమార్, రాజ్‌కుమార్, సుబ్బరాయుడు, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరభద్ర స్వామి పల్లకి సేవ

**చాపాడు. ఏప్రిల్ 28. ప్రభాతవార్త.**



శైవ క్షేత్రాల్లో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అల్లాడుపల్లె శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం నందు సోమవారం స్వామివారికి అర్చకులు ప్రత్యేక పూజలు అలంకరణలతో పాటు, అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. కొలిచే భక్తుల కొంగు బంగారంగా వెలసిన వీరభద్ర స్వామి దర్శనం కోసం జిల్లా నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తుంటారు. దేవస్థాన మాడవీధుల యందు ఉత్సవమూర్తులను ప్రత్యేక అలంకరణతో పల్లకి సేవలో ఊరేగింపు చేపట్టారు. ఉత్సవ కమిటీ చైర్మన్, పెరుగు వీర నారాయణ ఆధ్వర్యంలో భక్తులకు ఉదయం అల్పాహారంతో పాటు మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు అర్చకులు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## పిచ్చినాయుడు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**ఖాజీపేట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:**



ఖాజీపేట మండల పరిధిలోని పత్తూరు గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్, తెదేపా ఆవిర్భావ నేత, సీనియర్ నాయకులు సారే పిచ్చినాయుడు ఇటీవల అనారోగ్య సమస్యలతో మరణించారు. వ్యక్తిగత కారణాల వలన ఆయన అంత్యక్రియలకు హాజరు కాలేకపోయిన మైదుకూరు శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ సోమవారం నాడు పిచ్చినాయుడు ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. పిచ్చినాయుడు కుటుంబానికి పార్టీ తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. టీడీపీలో పిచ్చి నాయుడు సీనియర్ నేత అని, నేడు ఆయన మన మధ్య లేకపోవడం బాధాకరం అని అలాంటి తెగింపు, సమన్వయకర్త లాంటి నాయకున్ని కోల్పోవటం పార్టీకి తీరని లోటు అని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా పిచ్చినాయుడు చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఖాజీపేట మాజీ ఉప మండల అధ్యక్షులు బొగ్గుల చంద్రబాబు రెడ్డి, తెదేపా మండల కన్వీనర్ తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, అగ్రహారం సొసైటీ మాజీ చైర్మెన్ గంగవరం కిశోర్‌కుమార్ రెడ్డి, కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మెన్ రవీంద్రా రెడ్డి, తెదేపా సీనియర్ నాయకులు పుల్లయ్య నాయుడు, నాగ శివారెడ్డి, మైనారిటీ నాయకులు సిద్దారం ఖదీరుల్లా, తెదేపా సీనియర్ కార్యకర్త పల్లె గంగాధర్ మరియు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వినతిపత్రాలను వెంటనే పరిష్కరించాలి

**దువ్వూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:**



ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే వినతిపత్రాలను వెంటనే పరిష్కరించాలని మండల తహసీల్దార్ అక్బర్ బాషా అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల వినతిపత్రాలను ఆయన స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎక్కువగా రైతుల వద్ద నుండి రీ సర్వేలో పొరపాట్లు అలాగే ఆన్‌లైన్ సమస్యలపైన వినతిపత్రాలు వస్తున్నాయని వాటిని ఎప్పటికప్పుడు సంబంధిత వీఆర్వోలకు పంపుతున్నామన్నారు. అక్కడి నుంచి నివేదికలు వచ్చిన వెంటనే వాటిని పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

## అప్స రాష్ట్ర మహిళా విభాగం జాయింట్ సెక్రటరీగా మూలే విజయలక్ష్మి

**దువ్వూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:**



ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ పాఠశాలల సంఘం నూతనంగా ఏర్పాటుచేసిన రాష్ట్ర స్థాయి మహిళా విభాగంలో దువ్వూరు మండలంలోని గుడిపాడు గ్రామానికి చెందిన శ్రీ శంకరాచార్య హైస్కూల్ మరియు శ్రీ ఆదర్శ విద్యా సంస్థల ప్రిన్సిపల్ మూలే విజయలక్ష్మి ఎన్నికైనట్లు అప్సా రాష్ట్ర అధ్యక్షుడు సుబ్రమణ్యం రాజు తెలిపారు. ఆదివారం నాడు విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి కౌన్సిల్ సమావేశంలో మూలె విజయలక్ష్మి విద్యారంగంలో గత 20సంవత్సరాలుగా ఉన్నటువంటి అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని ఆమెకు ఈ పదవి ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మూలె విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను తన శక్తి మేరకు పరిష్కరించడంలో సహాయపడతానని తెలిపారు. ఆమెకు పదవి రావడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ రామ్మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు.

## దాడి ఘటనలో కేసు నమోదు..

**సుండుపల్లె, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని రాయవరం గ్రామ పంచాయతీ, రాయవరం కస్పాలో నివాసం ఉండే పగడాల మల్లీశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ముత్యాల శ్రీనివాసులు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే... రాయవరం కస్పా లో పాముల రామకృష్ణ పొలంలో పగడాల మహేష్ గేదేలు మేపాడని రామకృష్ణ మరియు వారి కుటుంబ సభ్యులు తన భర్త మహేష్, మామ నరసింహులును అసభ్యకరంగా తిట్టి, కొట్టి గాయపరిచారని పగడాల మల్లీశ్వరి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది.ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ముత్యాల శ్రీనివాసులు తెలిపారు.

# ఫ్రిజ్‌ను ఎలా వాడుతున్నారు?



**మారుతోన్న కాలానికి అనుగుణంగా మనలో** చాలామంది ఇళ్లలో ఫ్రిజ్ వాడకం పెరిగింది. తాజా పండ్లూ, కూరగాయలూ, పాలు, మిగిలిన కూరలేవైనా సరే.. మొదట వెళ్లేది ఫ్రిజ్‌లోకే కదా! ఆహారం పాడవకుండా ఉంటుందనుకుంటాం కానీ, దానివల్ల కలిగే నష్టాలూ బోలెడు.. వండిన ఆహారమైనా, వండనిదైనా సరే.. ఫ్రిజ్‌లో పెడితే అందులోని పోషకాలు ముఖ్యంగా విటమిన్-సి, బి లు నాశనమవుతాయట. చల్లని వాతావరణంలో బ్యాక్టీరియా వృద్ధిచెందే అవకాశమూ ఎక్కువే. తద్వారా రోగనిరోధక శక్తి తగ్గిపోయి జలుబు, దగ్గు, జ్వరం..లాంటి వైరల్ వ్యాధుల బారినపడతాం. మొదట రుచిలో మార్పు కనిపిస్తుంది. ఆ తరవాత వాసన కూడా మారిపోతుంది. దీర్ఘకాలం ఇలానే తింటుంటే అనారోగ్యం పాలవుతామని చెబుతున్నారు నిపుణులు. ఎలా భద్రపరచామనననదీ ముఖ్యమే.. నిజానికి ఒక్కో ఆహార పదార్థాన్నీ ఒక్కో ఉష్ణోగ్రత వద్ద భద్రపరచాలి. వండినవీ, వండకుండా ఉన్నవీ, పాల ఉత్పత్తులు.. వంటివన్నీ వేటికవే వేరుగా ఉంచాలి. వండిన ఆహారాన్ని గ్లాస్ లేదా మెటల్ డబ్బాల్లో ఉంచడం శ్రేయస్కరం. పచ్చి కూరగాయలూ, పండ్లలో నీటిశాతం తగ్గకుండా జాగ్రత్తపడాలి. ఎక్కువగా ఫ్రిజ్‌లో ఉంచిన ఆహారం తినే వాళ్లు తరచూ అనారోగ్యాలకూ గురవుతున్నారట. కమర్షియల్ కంటే ఇంట్లో రిఫ్రిజిరేటర్ వల్ల ఆహారం కలుషితం అయ్యే అవకాశాలు మూడురెట్లు అధికంగా ఉన్నాయని పరిశోధనలూ చెబుతున్నాయి. కాబట్టి, ఫ్రిజ్‌లోని ఆహారానికి సరిగా మూతలు పెట్టడంతోపాటు ఎక్కువరోజులు ఆహారం నిల్వ ఉండకుండా చూసుకోవాలి. ఫ్రిజ్‌ను ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలి. డైరీ ఉత్పత్తులూ, వండిన ఆహారం, వండని కూరగాయలూ, పండ్లూ వంటి వాటిని విడివిడిగా సర్దుకోవాలి. అన్నింటికంటే ముఖ్యంగా ఫ్రిజ్‌లో అవసరముననవీ, లేనివీ పెట్టేసి నింపేయ కూడదు. దానివల్ల పోషక విలువలు తగ్గిపోవడమే కాక, నాణ్యతా తగ్గుతుంది. కాబట్టి, అవసరమై నంత మేరకే వండుకోవడం అలవాటు చేసుకోవాలి. ఒక్కోసారి మిగిలినా, వెంటనే తినడానికి ప్రయత్నించాలి. అప్పుడే ఆరోగ్యంగా ఉండగలం.

## నిరాహారదీక్షలు ప్రారంభించిన డిపో కార్యదర్శి



**జమ్మలమడుగు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:**

ఎన్ఎంయూఏ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు రెండు రోజుల రిలే నిరాహారదీక్షలను సోమవారం డిపో కార్యదర్శి కె.శివుడు ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంజీసీఓ రెడ్డి మాట్లాడుతూ 1/2019 సర్కులర్‌ను వెంటనే అమలు చేయాలని అక్రమ సస్పెన్షన్‌లను ఆపాలని గత 4 సంవత్సరాలుగా ఆగిపోయిన ప్రమోషన్లను వెంటనే ఇవ్వాలని, గ్యారేజీ ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలన్నారు. మహిళా ఉద్యోగులను పరిష్కరించాలని, మహిళా ఉద్యోగులకు ప్రభుత్వ జీవో ప్రకారం పిల్లల సంరక్షణ సెలవు మంజూరు చేయాలని పీహెచ్ఎస్ స్థానంలో పాత వైద్య విధానాన్ని పునరుద్ధరించాలని ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వం ద్వారా లేదా సంస్థ ద్వారా కొనాలని, ఏపీఎస్ ఆర్టీసీలో ఉన్న విధంగానే క్యాడర్స్ రెంట్ అమలు చేయాలని, 114 జీవోలో పొందుపరిచిన మేరకు నైట్ అవుట్ అలవెన్స్ 150 నుంచి 400 వరకు చెల్లింపులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొని మొదటి రోజు నిరాహారదీక్షను జయప్రదం చేయడం జరిగింది.

## నేటి నుండి సీతారామ చంద్ర స్వామి వార్షికోత్సవాలు

**దువ్వూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:**

స్థానిక దువ్వూరులోని శ్రీ రామాలయం వీధిలో వెలసి ఉన్న శ్రీ సీతారామ చంద్ర స్వామి ద్విశతాబ్ది వార్శికోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఆలయాన్ని స్థాపించి 20సంవత్సరాలు అయినందున ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని 29వ తేది మంగళవారం కుంభాభిషేకం, కళ్యాణం, గణపతి పూజ, కళషస్థాపన, మహా మంగలహారతి, రాత్రి భజన కార్యక్రమాలు ఉంటాయన్నారు. అలాగే 30వ తేది బుధవారం కుంభాభిషేకం, శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం, సాయంత్రం గ్రామోత్సవం కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అలాగే గ్రామోత్సవం కార్యక్రమంలో దువ్వూరు, వాసుదేవపురం భజన బృందాలచే కోలాట ప్రదర్శణ ఉంటుందన్నారు. అలాగే 30వ తేదిన భక్తులకు అన్నదాన సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు.

# ఎర్రకోటలో తెలుగు మహిళలు

ఊరి బాగుకోసం, జిల్లా అభివృద్ధి కోసం, సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించారు. సొంత డబ్బునీ ఖర్చుపెట్టారు. అందుకే ఈ రోజున ఎర్రకోటపై త్రివర్ణ పతాకాన్ని ప్రధాని ఎగరవేయడం మనమంతా టివిల్లో చూసి ఆనందిస్తే.. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఈ మహిళలు నేరుగా పాల్గొనే అరుదైన గౌరవాన్ని అందుకున్నారు.

**మన్యం మెచ్చిన సర్పంచ్..!** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరుకు సమీపంలో ఉంది మినుములూరు పంచాయతీ. 2021



ఫిబ్రవరిలో లంకెలి చిట్టెమ్మ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. అప్పటికి కొవిడ్ భయం ఇంకా తగ్గలేదు. దీంతో చిట్టెమ్మ సొంత డబ్బులతోనూ, మన్యంలో సేవలందిస్తున్న ఏకలవ్య ఫౌండేషన్' సహకారంతోనూ 10 టన్నుల నిత్యావసర సరకులు అందజేశారు. ఆ సంస్థ సహకారంతోనే 350 మంది రైతులతో పాడేరు రైతు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు చేసి అన్నదాతలకు అండగా నిలిచారు. గ్రామంలో 10 కంప్యూటర్లను ఏర్పాటు చేసి స్థానిక యువతకు శిక్షణ ఇప్పించారు. దాతల సహాయంతో అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు సదుపాయాలు కల్పించారు. రైతులకు విత్తనాలు, మొక్కలు పంచిపెట్టారు. మహిళలకు కుట్టు మిషన్లపై శిక్షణ ఇప్పించారు. చిట్టెమ్మ పట్టుదల కృషిని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం రెండేళ్ల నక్రితం దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ పంచాయత్ అవార్డును రూ.10 లక్షల నగదు ప్రోత్సాహకాన్ని అందించింది. రాష్ట్ర ప్రభుత్వం మినుములూరును ఉత్తమ పంచా యతీగా గుర్తించింది. ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం నుంచి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజర వ్వాల్సిందిగా పిలుపు రావడం చిట్టెమ్మను ఆనందం లో మునిగి తేలేలా చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ముగ్గురు సర్పంచులకు ఈ గౌరవం దక్కగా ఉత్తరాంధ్ర నుంచి చిట్టెమ్మకు ఈ అవకాశం దక్కింది.

**నమ్మకాన్ని నిలబెడతాను..**

చదువుకున్నా.. ఉద్యోగం వైపు కాకుండా, గ్రామాభివృద్ధికి అడుగులు వేశారు కవిత. ఈమె అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం మండలం, గోళ్ల గ్రామ పంచా యతీ సర్పంచ్. ఎంఎ తెలుగు పూర్తిచేశారు. భర్త బొజ్జన్న వ్యవ సాయం చేస్తారు. 2021లో సర్పంచ్‌గా గెలుపొందిన కవిత, గ్రామంలో సొంత నిధులతో బోరు మోటర్లు, పైప్‌లైన్ల లీకేజీల మరమ్మతులు, పారిశుద్ధ్య పనులను చేయించారు. కేరళలో 2022 జులైలో దేశ స్థాయిలో జరిగిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాల కార్యక్రమానికి గోళ్ల పంచాయతీ కార్యదర్శి హేమలత హాజరయ్యారు. 2022-23 సంవత్సరంలో ఉత్తమ పంచాయతీగానూ ఈ గ్రామం ఎంపికైంది. అంతేకాదు, కేంద్ర ప్రభుత్వం రూ.50వేలు నగదు బహుమతినీ అందించింది. ఈ నెల 15న న్యూఢిల్లీ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు కవిత 20 నెలల బిడ్డ రుద్విన్‌తో సహా పాల్గొన్నారు. సర్పంచ్‌గా గెలిపించిన ప్రజల నమ్మ కాన్ని వమ్ము చేయకుండా పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తున్నాను. ఈ ఆహ్వానం రావడం ఎంతో సంతోషంగా ఉంది అంటున్నారు. 34 ఏళ్ల కవిత.

**చిన్ననాటి కోరిక.....**

విశాఖకు చెందిన వడిసెల లిఖిత సెయింట్ జోసఫ్ కళాశాలలో బిఎ చివరి ఏడాది చదువుతోంది. అమ్మ భాగ్యలక్ష్మి, నాన్న ఉమామహేశ్వర కొండలరావు కారు డ్రైవర్. తాతయ్య ప్రొఫెసర్ బి.ప్రసాదరావు ప్రోత్సాహంతో పాఠశాల స్థాయి నుంచి చదువుతో పాటు సామాజిక, సేవా కార్యక్రమాల్లోనూ చురుగ్గా ఉండేది. నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ (ఎన్‌వైకెఎస్) ఆధ్వర్యంలో ర్యాలీలు, తీరప్రాంత పరిశుభ్రతతో పాటు నేవీ, ఇతర మారథాన్‌లలో వలంటీర్‌గా ఉండేది. ఇటీవల విశాఖలో నిర్వహించిన జిల్లా యూత్ పార్లమెంట్‌లో తొలి స్థానంలో నిలి చింది. రాష్ట్రస్థాయిలో విశాఖ తరఫున పాల్గొని మేకిన్ ఇండియా.. విశ్వగురు అనే అంశంపై మాట్లాడి అందరి ప్రశంసలు పొందింది లిఖిత. చిన్నప్పటి నుంచీ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనాలనే కోరిక ఉండేది. ఎన్‌వైకెఎస్ ద్వారా మైభారత్ పోర్టల్ లో నమోదు చేసుకున్నా. అనూహ్యాగా స్వాతంత్ర్య వేడుకలకు ప్రత్యేక అతిథిగా ఆహ్వానం అందింది. వేడుకల్లో నేరుగా పాల్గొంటానని ఎప్పుడూ ఊహించ లేదు. చాలా సంతోషంగా ఉంది అంటోంది 20 ఏళ్ల లిఖిత.

**మాకు దక్కిన గౌరవం...**

దేశరాజధాని ఢిల్లీలో జరిగే స్వాతంత్ర్యవేడుకలకు పంచాయతీరాజ్ విభాగం నుంచి గుంటూరు జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ కత్తెర హెనిక్రిస్టినా పాల్గొన్నారు. గుంటూరు జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్‌గా పలు అభివృద్ధి పనులు చేపట్టాం. గత రెండేళ్లుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదివే విద్యార్థులకు ఆల్‌ఇన్‌వన్ పేరుతో అన్ని పాఠ్యాంశా లకు సంబంధించిన కీలకమైన అంశాలతో తయారు చేసిన పుస్తకాల్ని జడ్పీ నిధుల ద్వారా అందించి విద్యాభివృద్ధికి తోడ్పడ్డాం. ఉమ్మడి గుంటూరు జిల్లాల్లో జిల్లా పరిషత్ ఆస్తులు, భూములు అన్యాక్రాంతమైన వాటిని స్వాధీనం చేసు కోవడంతో పాటు రక్షణ చర్యలు చేపట్టాం. ఇలా పల్లెప్రజల ప్రయోజనాలే లక్ష్యంగా పలు కార్యక్రమాలు చేపట్టడంతో రాష్ట్రంలో మాకు అరుదైన గౌరవం దక్కింది. ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో మాట్లాడే అవకాశం రావడం గౌరవంగా భావిస్తున్నా అంటున్నారు హెనిక్రిస్టినా.

**మారుమూల ఉన్నా గుర్తించారు...**

గ్రామీణ వాతావరణంలో పుట్టి పెరగడం, వ్యవసాయ కుటుంబం కావడంతో చిన్నప్పటి నుంచి స్థానిక, రైతు సమస్యలపై అవగాహన పెంచుకున్నారు పశ్చిమగోదావరి జిల్లా, వీరవాసరం ఎంపిపి వీరవల్లి దుర్గాభవానీ. అమ్మాయిలకు చదువు ఎందుకనే సమయంలోనూ తన తల్లిదండ్రులు ఆమెను బిఎ వరకు చదివించారు. పెళ్లయిన తర్వాత భర్త వీరవల్లి చంద్రశేఖర్ తోడ్పాటుతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా మండలంలో చెరువుల తవ్వకం, పూడికలు తీయించడం, పైపులైను ద్వారా మంచినీటిని అందించారు. మండలంలో ఆయా గ్రామాల్లో అక్షరాస్యత, పరిశుభ్రత, మధ్యపాన నిషేధం, మౌలిక వసతుల కల్పన కోసం కృషిచేశారు. ఎక్కడో మారుమూల గ్రామమైన తోలేరు నుంచి నన్ను ఎంపిక చేయడం చాలా ఆనందంగా ఉంది అంటున్నారు దుర్గాభవానీ.



## గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులు

చిన్నమండెం ఏప్రిల్ 28 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులు. ఈనెల 28 నుంచి జూన్ 6వరకు విధ్యార్థులకు వేసవి విజ్ఞాన తరగతులు నిర్వహించనున్నారు. ఉదయం 8నుండి 11గంటల వరకు పుస్తక పఠనం, గేమ్స్, ఆటలు క్యారమ్, చెస్ వంటి మొదలైనవి నిర్వహించ బడును వేసవి సెలవుల్లో విధ్యార్థులు గ్రంధాలయంను స్వదినియోగం చేసుకోవాలని గ్రంధాలయ నిర్వాహకులు ఆంజనేయ రెడ్డి తెలిపారు.

## స్పందన సుబ్బరామిరెడ్డి జ్ఞాపకార్థం అన్నదానం

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 28, ప్రభాతవార్త :


అన్నదానం నిర్వహిస్తున్న శివోహం కమిటీ సభ్యులు

స్థానిక అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సోమవారం నిర్వహించే అన్నప్రసాద సేవలో భాగంగా ఈ సోమవారం స్పందన సుబ్బరామిరెడ్డి జ్ఞాపకార్థం కుమారుడు శివోహం అన్నప్రసాద సేవా సంస్థ అధ్యక్షుడు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి కుటుంబ సభ్యుల సహకారంతో అన్నప్రసాద సేవ నిర్వహించారు. దాదాపు 600 మంది ఈ కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శివోహం కమిటీ ఉపాధ్యక్షులు మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, సభ్యులు విష్ణు నారాయణ, విజయకుమార్, లింగారెడ్డి, కల్లూరు ప్రభాకర్‌రెడ్డి, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పకృతి వ్యవసాయమే ముద్దు : ఏ ఓ

ముద్దనూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:



మండలంలోని మండల సమాఖ్య భవనంలో పకృతి వ్యవసాయం గురించి ఖరీఫ్ ప్రణాళిక పైన వ్యవసాయ మరియు అనుబంధ శాఖ ల అధికారులతో సమన్వయ సమావేశంను ఎడి ఏ వి.వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి వెంకట క్రిష్ణారెడ్డి సోమవారం సమావేశంను ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా ఎడి ఏ వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పకృతి వ్యవసాయం గురించి అవగాహన పొంది సహజ సిద్దసాగు పైన దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రపంచపు చూపు అంత పకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపుతుంది అన్నారు. రసాయన రహిత వ్యవసాయం వద్దు పకృతి వ్యవసాయమే ముద్దు అన్నారు. పకృతి లో లభించే ఆకులు ,అలుములు,మరియుసేంద్రీయ పదార్థాలను ఉపయోగించి సహజ సిద్ద పద్ధతులను అనుసరించి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులను సాధించి తద్వారా ఎక్కువ ఆదాయం వచ్చేలా, లాభాల వైపు పయనించేలా రైతులను తీర్చి దిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది, పకృతి వ్యవసాయ సిబ్బంది ,మహిళా సంఘాల విఓఏలు, సిసిలు, మరియు ఇతర సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## మేడేను జయప్రదం చేయండి

ముద్దనూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త,



ప్రపంచ కార్మిక దినోత్సవం మే 1 న జరిగే మేడేని జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ తెలిపారు. ముద్దనూరులో సోమవారం నాడు స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం నందు మేడేకు సంబంధించినటువంటి కరపత్రాలను సిఐటియు నాయకులు మరియు అంగన్వాడి వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం నాయకులు ప్రమీల, కళావతి తదితరులుతో కలిసి కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ 8 గంటల పని విధానాన్ని సాధించుకున్న రోజు గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా కార్మికులందరూ కలిసి జరుపుకునే పండుగ మేడే అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు హైమావతి చంద్రకళ గంగాభవాని, పి విజయమ్మ,వి భవాని, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు చంద్ర ఓబులేసు పాల్గొన్నారు.

## సమస్యలపై రిలే నిరాహార దీక్షలు

మైదుకూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:



రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అనేక సమస్యల పరిష్కారం కోసము ఏపిపిటిడి, ఏపీఎస్ఆర్టీసీ నేషనల్ మద్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు 28,29, తేదీలల్లో రిలే నిరాహార దీక్షలో భాగంగా మైదుకూరు డిపో నందు రెండు రోజుల నిరాహార దీక్ష ఏర్పాటు చేయడమైనది. నిరాహార దీక్ష శిబిరంలో యన్.శ్రావణ్, యు.శివయ్య కూర్చున్నారు. కార్యక్రమంలో కార్యదర్శి వి ఎస్ రాయుడు, గ్యారేజీ కార్యదర్శి వైయస్ రాయుడు, డిపో అధ్యక్షులు ఎస్ నాగరాజు, ప్రసంగిస్తూ దీర్ఘకాలికంగా నెలకొని ఉన్న సమస్యలపై యాజమాన్యం సిబ్బంది పట్ల వ్యవహరిస్తున్న వ్యతిరేక ధోరణికి నిరసనగా కార్యక్రమం ఏర్పాటు చేయడమైనదని అంతేకాకుండా ఈ క్రింది డిమాండ్స్ ను తక్షణమే పరిష్కరించాలని. ఉద్యోగ భద్రత అమలు చేయాలి, అక్రమ సస్పెన్స్ లను రివ్యూలేషన్స్ వెంటనే ఆపాలి, గత నాలుగు సంవత్సరాలుగా ఆగిపోయిన ప్రమోషన్స్ ని వెంటనే ఇవ్వాలి, గ్యారేజ్ ఉద్యోగుల అపరి శ్రుత సమస్యలను వెంటనే పరిష్కరించాలి. ఈ కార్యక్రమంలో జి.ఎస్ రెడ్డి, జి ఆర్ రెడ్డి,ఎన్.ఎస్ రాయుడు, పి నాగరాజు, వినోద్ కుమార్, సుబ్బారెడ్డి, ఆర్ బాబు, మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

## బీసీల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి

రాయచోటి ఏప్రిల్ 28 ప్రభాతవార్త




అన్నమయ్య జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షురాలుగా తెలుగుదేశం నాయకురాలుగా మరియు యాదవ సంఘం మహిళా అధ్యక్షురాలు దివిటీ పద్మ యాదవ్ బీసీలను ఏకతాటిపైకి తీసుకురావడంలో క్రియాశీల పాత్ర పోషిస్తూ నిరంతరము అలుపెరగని కృషి చేస్తున్నటువంటి దివిటి పద్మా యాదవ్ వైసిపిఅరాచకాలపై అలుపెరిగినీ పోరాటం చేస్తూ వారు చేసిన భూధందా మద్యం ఇసుక అక్రమ రవాణా తదితర వాటిపై అన్నమయ్య జిల్లాలో విస్తృతంగా ప్రచారం చేస్తూ టిడిపి జిల్లా బీసీ విభాగం బలోపేతానికి నిర్విరామ కృషి చేస్తున్నారు. 1983 తెలుగుదేశం పార్టీ ఆవిర్భావన అప్పుడు నుంచి పద్మ యాదవ్ కుటుంబము అంతా ఈ క్షణం వరకు తెలుగుదేశం పార్టీ అన్నమయ్య జిల్లాలో కూటమి అభ్యర్థుల గెలుపు కోసం బి పద్మ యాదవ్ క్రియాశీలక పాత్ర పోషించినారు అనడంలో అతిశయోక్తి లేదు పార్లమెంటు పరిధిలో ఆరుని యోజకవర్గంలోని ప్రతి మండలంలోని గ్రామంలో జయహో బీసీ సదస్సులు విజయవంతంగా నిర్వహించి టిడిపి శ్రేణులతో సరికొత్త ఉత్సాహాన్ని నింపినారు. జిల్లాలో బీసీల కోసం అభివృద్ధి ఐక్యత మహిళా సాధికారిక ప్రయోజనాల కోసం కృషి చేస్తూ తెలుగుదేశం పార్టీలో బీసీలను అందరినీ ఏకంగా చేస్తున్నటువంటి మహిళా నాయకురాలు దివిటీ పద్మ యాదవ్, ఆంధ్రప్రదేశ్ రథసారథి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మహిళలకు అనేక రంగాలలో మరియు రాజకీయ రంగాలలో ప్రధాన ప్రాముఖ్యత కల్పిస్తున్నారు. వారికి అన్నమయ్య జిల్లా బిసి సంఘసంక్షేమం నుంచి మన ముఖ్యమంత్రికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యక్రమంలో పాలుపంచుకుంటూ బిసి అందర్నీ ఐక్యతగా ముందుకు తీసుకెళుతూ ప్రతి బీసీ మహిళలు కానీ బిసి వారికి అండగా ఉంటూ వారినీ అభివృద్ధి చేయుటకు ముందున్నారని చెప్పడంలో ఎలాంటి సంకోచం లేదు.

## అక్రమ వసూళ్లపై విచారణ జరిపించండి

మదనపల్లి ఏప్రిల్ 28 ప్రభాతవార్త


కమిషనర్ కు విన్నవిస్తున్న దృశ్యం

పిఎఫ్ సమస్యల పరిష్కారానికి యూనియన్ల పేరుతో అక్రమ వసూలు పై విచారణ జరిపించాలంటూ మున్సిపల్ కమిషనర్ చైర్మన్ లకు సిఐటియు నాయకులు విన్నవించారు. సోమవారం సీఐటీయూ నాయకులు మున్సిపల్ కమీషనర్ ప్రమీల, చైర్ పర్సన్ మనోజా రెడ్డిలకు వేరువేరుగా వినతిపత్రం అందచేశారు. గత ప్రభుత్వం కాంట్రాక్టు అండ్ అవుట్ సోర్సింగ్ విధానం నుండి అప్కాస్ విధానంలోకి మార్పు చేసే సందర్బంగా ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలో అనేక సమస్యలు వచ్చాయని వివరించారు. దీనివల్ల పిఎఫ్ ఖాతా నుండి డబ్బులు తీసుకోలేక పోవడం, పిఎఫ్ ఖాతాలో నగదు జమ కాకపోవడం లాంటి సమస్యలతో కార్మికులు సతమతం అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సమస్యలు నేపథ్యంలో యూనియన్ నాయకులమాని చెప్పుకొని పిఎఫ్ సమస్యలు పరిష్కరిస్తామంటూ కొందరు నాయకులు కార్మికుల వద్ద వేలకు వేలు నగదు వసూలు దోచుకుంటున్న దాఖలాలు ఎక్కువయ్యాయన్నారు. ఇలాంటి ఘటనలపై సమగ్ర విచారణ చేసి అక్రమ వసూళ్కు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని, కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి. శ్రీనివాసులు సీఐటీయూ జిల్లా కార్యదర్శి పి.రాజేశ్వరి, డి. ప్రభాకర్ రెడ్డి, అంగన్వాడీ యూనియన్ నాయకులు మధురవాణి, ఆటో కార్మిక నాయకులు నాగరాజు, ట్రాన్స్ కో విభాగం నాయకులు నారాయణ, ఐటియుసి కన్వీనర్ జి.కృష్ణమూర్తి లు మున్సిపల్ కార్మికులకు మద్దతు తెలిపిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ నాయకులు చలపతి నాయుడు, రామకృష్ణ, గోపాల్, కృష్ణమూర్తి, అరవింద్, సంగీత, శంకరమ్మ, తులసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ సబ్సిడీ రుణాలుకు దరఖాస్తు ఆహ్వానం

ఎడ్యుకేషన్ ఏప్రిల్ 28 ప్రభాతవార్త,

ఉమ్మడి కడప జిల్లాలోని మైనారిటీ మరియు క్రిస్టియన్ వర్గాలకు సబ్సిడీ రుణాలకు 25 లోగా దరఖాస్తు చేసుకోవాలని మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ Executive Director, డాక్టర్.వి.బ్రహ్మయ్య తెలిపారు. మైనారిటీలకు రూ. లక్ష నుంచి రూ.8 లక్షల వరకు మరియు క్రిస్టియన్ మైనారిటీలకు రూ లక్ష నుంచి రూ. 5 లక్షల వరకు రుణాలను అందిస్తా మన్నారు. ఎంపికైన వారికీ 50 శాతం సబ్సిడీ మంజూరవుతుందన్నారు. అర్హత కలిగిన : https://apobmms.apcfss.in.

## మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

చిన్నమండెం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త



మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సతీమణి హరితమ్మ సోమవారం చిన్నమండెం మండలంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు కేవలం భర్త సంపాదనపైనే ఆధారపడకుండా టైలరింగ్ నేర్చుకుని తద్వారా వచ్చే సంపాదనతో ప్రతి కుటుంబం ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల పేరుతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని మహిళలందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. చిన్నమండెం పట్టణంలో మహిళలకు ఉచిత టైలరింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఎంతో శుభపరిణామమని ప్రతి మహిళ టైలరింగ్‌లో మంచి నైపుణ్యం పొందాలన్నారు. ఈ సందర్భంగా హరితమ్మని మహిళలు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని ఇద్దరు మృతి

రైల్వేకోడూరు ఏప్రిల్ 28 ప్రభాతవార్త..



మండలం గుండాలేరు వద్ద లారీ ఢీకొని ఆటోలో వెళ్తున్న ఇద్దరు మృతి చెందారు. నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో ఒకరు అరవపల్లెకు చెందిన సుహేల్ ఖాన్ 15 బాలుడు కాగా,జహారాబి 61 ఏళ్ల వృద్ధురాలు. నందలూరు నుంచి తిరుపతికి వెళ్తుండగా ఎదురుగా వచ్చిన లారీ ఢీకొని ప్రమాదం జరిగింది. వేసవి సెలవులను బంధువుల ఇంట్లో గడిపేందుకు వెళ్తుండగా ఈ దుర్ఘటన జరిగినట్లు బాధితులు తెలిపారు. క్షతగాత్రులను స్థానికులు రైల్వేకోడూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం తిరుపతి రుయాకు తీసుకెళ్లారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## ఎన్జీవో అధ్యక్షుడిగా పి ఓబులేసు

రైల్వేకోడూరు ఏప్రిల్ 28 ప్రభాతవార్త



రైల్వేకోడూరు తాలూకా ఏపీ ఎన్జీవో సంఘం అధ్యక్షులుగా పులిచెర్ల ఓబులేసు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం స్థానిక ఎన్జీవో హోం నందు సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కడప జిల్లా ఏపీ ఎన్జీవో అధ్యక్షులు ఏపీ జేపసీ చైర్మన్ బి శ్రీనివాసులు కార్యదర్శి డి రవి కుమార్ హాజరయ్యారు. తాలూకా ఎన్జీవో సంఘం సభ్యుల కాల పరిమితి మూడు సంవత్సరాలు పూర్తయినందువల్ల జిల్లా అధ్యక్షుల ఎన్నికల అధికారిగా నియమించారని ఎన్నికల అధికారిగా టి శ్రీనివాసులు వ్యవహరించారు పరిశీలకులుగా పి వేణుగోపాల్ జి రవికుమార్ నియమించారు నూతన కమిటీ అధ్యక్షులుగా పి ఓబులేసు కార్యదర్శిగా డి రవీంద్ర వర్మ కోశాధికారిగా ఎస్ కే యం డి అస్లాం అసోసియేట్ ప్రెసిడెంట్ గా జె రవికుమార్ ఉపాధ్యక్షులుగా ఏ విజయ్ కుమార్ కే సంతోష్ రెడ్డి పి దేవేందర్ రెడ్డి ఎన్ చంద్రబాబు మహిళా ఉపాధ్యక్షులుగా కే యశోద జాయింట్ సెక్రటరీలు సి అనసూయ ఎం సురేష్ ఎన్ శరత్ కుమార్ రాజు ఏ ఫలుదా జాయింట్ సెక్రటరీ మహిళా విభాగంలో ఎన్ ఉషారాణి నియమితులయ్యారు.

## అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

తంబళ్లపల్లె ఏప్రిల్ 28 ప్రభాతవార్త ః



మండల కేంద్రం సమీపంలోని మల్లయ్య కొండ కింద అనుమానాస్పద స్థితిలో ఓ యువకుడు ఉరివేసుకొని మృతి చెందిన సంఘటన వెలుగు చూసింది. వివరాల్లోకెళితే మల్లయ్య కొండ కింద మాదాతం బావి సమీపంలోని వంకలో గొర్రెల కాపర్లు ఓ యువకుడు కానుగ చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెందినట్లు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఎస్ఐ లోకేష్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లెకు తరలించారు. స్థానికుల వివరాల మేరకు ఆ యువకుడు బి.కొత్తకోట మండలం తాకటం వారి పల్లి కు చెందిన ఓబులేసు కుమారుడు కిషోర్ (22)గా గుర్తించారు. కిషోర్ ఆదివారం నూతన పల్సర్ ద్విచక్ర వాహనం సమీపంలో ఉంచి కానుగ చెట్టు కు ఉరి వేసుకున్నాడా అతని ఎడమ చేతి పై ఘాట్లు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఉరి వేసుకున్న కిషోర్ మృతదేహం కాళ్లకు హవాయి చెప్పులు అలానే ఉండడం విశేషం. కిషోర్ బేల్దారి పని చేసుకుంటూ తండ్రి కి చేదోడు వాదోడుగా ఉండేవాడని తంబళ్లపల్లె ప్రాంతంలో సైతం బేల్దారు పని చేసినట్లు స్థానికులు చెప్పుకుంటున్నారు.

## 12వ పీఆర్సీ చైర్మన్ ను నియమించాలి

ఎడ్యుకేషన్ ఏప్రిల్ 28 ప్రభాతవార్త




12 వ వేతన సవరణ సంఘానికి (పీఆర్సీ) తక్షణమే చైర్మన్ ను నియమించాలని యుటీఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు కె.సురేష్ కుమార్ రాష్ట్ర కార్యదర్శి బి లక్ష్మీరాజ డిమాండ్ చేశారు. కడప నగరంలోని యుటిఎఫ్ భవన్ లో సోమవారం ఉదయం జరిగిన ఆ సంఘ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్షణమే పీఆర్సీ కమిషన్ ను నియమిస్తామని, సకాలంలో డిఏలు ఇస్తామని, పెండింగ్ బకాయిలను చెల్లిస్తామని హామీలు గుప్పించి, తీరా అధికారంలోకి వచ్చాక హామీలను విస్మరించారని ఆరోపించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది మాసాలు పూర్తవుతున్నా ఇప్పటికీ 12వ పీఆర్సీ చైర్మన్ ను నియమించకపోవడం దారుణమన్నారు. 12వ పీఆర్సీ చైర్మన్ ను నియమించి, విధి విధానాలను రూపొందించి, సంఘాలతో చర్చలు జరిపి ఐఆర్ ప్రకటించి అమలు చేసేందుకు మరింత జాప్యం నెలకొనే పరిస్థితులు కనిపిస్తున్నాయన్నారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎన్.నాగార్జున రెడ్డి, జిల్లా సహాధ్యక్షులు వై.రవికుమార్, డి.సుజాత రాణి, జిల్లా ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, కె.చెన్నయ్య, సి.శ్రీనివాసులు, ఎస్.ఎజాస్ అహ్మద్, మురళీకృష్ణ, ప్రసన్న లక్ష్మి, ఎన్.చంద్ర ఓబుల్ రెడ్డి, ఎ.శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.రూతు ఆరోగ్య మేరి, డి.క్రిష్ణారెడ్డి, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్, ఐక్య ఉపాధ్యాయ పత్రిక జిల్లా ఇన్చార్జి జి.గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలి

మదనపల్లి ఏప్రిల్ 28 ప్రభాతవార్త



ఎన్నికల్లో టిడిపి ఇచ్చిన సూపర్ సిక్స్ వాగ్దానాలను అమలు చేయాలని, జగన్ బాటలోనే బాబు పాలన సాగిస్తున్నారని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి ఈశ్వరయ్య ఆరోపించారు. సోమవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం మనోహర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ జమ్ముకాశ్మీర్ పహాల్గామ్ లో 26 మందిని టూరిస్టులను ఉగ్రవాదులు పొట్టన పెట్టుకున్నదాన్ని ప్రతి భారతీయుడు ఖండించాలని కోరారు.ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్నారు. ఉగ్రవాదాన్ని అంతం చేయడానికి కృషి చేయాలని కోరారు. ఉచిత బస్సు పథకంలో స్త్రీలు రాష్ట్రంలో ఉచిత ప్రయాణం చేయొచ్చని మైకులు ఊదరగొట్టారు. ఇప్పుడు ఉచిత బస్సు జిల్లా వరకే పరిమితమని మాట మార్చుతున్నారు. చేతల్లో రాష్ట్రం లేదు, కనీసం జిల్లా లేదు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నర్సింహులు, సహాయ కార్యదర్శి మహేష్, జిల్లా కార్యదర్శి సభ్యులు కృష్ణప్ప, సాంబశివ, సిద్దిగాళ్ళ శ్రీనివాసులు, సుమిత్రమ్మ, మురళి, శివరామకృష్ణ దేవరా, జ్యోతి చిన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మల్లయ్య కొండలో అదుపుతప్పి ఆటో బోల్తా

తంబళ్లపల్లె ఏప్రిల్ 28 ప్రభాతవార్త ః



తంబళ్లపల్లె మండల కేంద్రం సమీపంలోని మల్లయ్య కొండలో ఓ ప్యాసింజర్ ఆటో బోల్తా పడి ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన సోమవారం వెలుగు చూసింది. గుర్రంకొండ మండలం చెర్లోపల్లి కు చెందిన శ్రీనివాసులు కుటుంబం సోమవారం మల్లయ్య కొండ స్వామి దర్శనానికి ఓ ఆటో అద్దెకు తీసుకొని వచ్చారు. స్వామి దర్శనానంతరం తిరుగు ప్రయాణంలో మార్గమధ్యంలో ఆటో బ్రేక్ ఫెయిల్ అయ్యి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో శ్రీనివాసులకు కాలు, చేతికి బలమైన గాయాలు తగలడంతో వెంటనే తంబళ్లపల్లె ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందారు. ఆటోలో పరిమితికి మించి భక్తులు రావడం తో ఆటో బ్రేక్ ఫెయిల్ అయి ఉంటుందని స్థానికులు తెలిపారు.

## విద్యార్థులు పటనా శక్తిని పెంచుకోవాలి

కురబలకోట ఏప్రిల్ 28 ప్రభాతవార్త


సమ్మర్ క్యాంపును ప్రారంభిస్తున్న దృశ్యం

వేసవి సెలవుల్లో విద్యార్థులు పటనా శక్తిని పెంచుకోవాలని ఎంపీడీవో గంగయ్య అన్నారు సోమవారం కురబలకోట గ్రంథాలయంలో సమ్మర్ క్యాంపును ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఎంఈఓ ద్వారకనాథ్ జ్యోతిని వెలిగించి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయాలకు విచ్చేసి విజ్ఞానాన్ని పెంచుకోవాలని కోరారు ఈ క్యాంపు ఈనెల 28 నుంచి జూన్ 6 వరకు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి చంద్రశేఖర్ నాయక్ తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ శేషగిరి కుమార్ వాలంటీర్ వలి విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు

## కొనిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

ప్రొద్దుటూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



స్థానిక బాలాజీ క్లాత్ మార్కెట్ వద్ద సోమవారం దివంగత బచ్చల సునీల్ జ్ఞాపకార్థం ఆయన మిత్రులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బచ్చల సునీల్ మిత్రులు, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు, కొత్తపల్లె సర్పంచి కొనిరెడ్డి శివ చంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ మిత్రుడు బచ్చల సునీల్ జ్ఞాపకార్థం గత 7 సంవత్సరాలుగా కొనిరెడ్డి ఫౌండేషన్, సునీల్ మిత్ర బృందం ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. భవిష్యత్తులో కూడా తమ మిత్రుని పేరు మీద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కాగా తొలి రోజు చలివేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా బాటసారులకు, ప్రయాణీకులకు, స్థానిక ప్రజలకు రస్నా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొనిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, టిడిపి నాయకులు దుగ్గిరెడ్డి రఘునాథ రెడ్డి, బచ్చల సునీల్ మిత్రులు మధుసూదన్ రెడ్డి, సి.వి. సురేంద్ర బాబు, మురళీ పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ వేణుగోపాలస్వామి రథోత్సవం

కురబలకోట ఏప్రిల్ 28 ప్రభాతవార్త



తెట్టులో వెలసిన శ్రీ సంతాన వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రథోత్సవం వైభవంగా జరిగింది ఆదివారం రాత్రి ఆలయంలో వేణుగోపాలస్వామి రుక్మిణి సత్యభామల కళ్యాణం వైభవంగా జరిగింది అనంతరం ఉత్సవం మృతులను గరుడ ఉత్సవం పై ఏర్పాటు చేసి అలంకరించి పిల్లనగవి చెక్కభజనలో భాజా భజంత్రీలు పుష్ప పల్లకిపై పురవీధుల గుండా ఊరేగించారు ఆలయం వద్ద మహిళలు సంతానం కోసం వరపడ్డారు అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొని రథోత్సవాన్ని ఉదయం పురవీధుల గుండా లాగారు ఈ కార్యక్రమంలో తంబాలపల్లి తెలుగుదేశం ఇంచార్జ్ జై చంద్రారెడ్డి దంపతులు కల్పన, టిడిపి నాయకులు పూస మోహన్ రెడ్డి శ్రీనాథ్ రెడ్డి రెడ్డి శేఖర్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండితులు వారికి తీర్థప్రసాదాలు ఇచ్చారు జ్ఞానోదయ స్కూల్ కరస్పాండెంట్ కామకోటి ప్రసాద్ రావు స్వగృహంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు తెట్టు సర్పంచ్ నులక మనోహర్ రెడ్డి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## నేడు ఊటుకూరులో ఉధ్యాన సమ్మేళనం

### ఉద్యాన వన అధికారి రాఘవేంద్ర రెడ్డి

పులివెందుల,ఏప్రిల్28, ప్రభాతవార్త:

ఉద్యాన పంటల పై రైతుల్లో అవగాహన కల్పించేందుకు ఉద్యాన శాఖ వైయస్సార్ కడప జిల్లా వారి ఆధ్వర్యంలో నేడు అనగా మంగళవారం కడప టౌన్ రాయచోటి రోడ్డు పరిధిలో మాధవి కన్వెన్షన్ సెంటర్ హాల్లో ఉద్యాన సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు పులివెందుల ఉద్యాన అధికారి రాఘవేంద్రా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు . ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5.30 నిమిషాల వరకు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఉద్యాన శాస్త్రవేత్తలతో పంట సాగుపై ప్రసంగాలు, ఉద్యాన రంగంలో ఉన్న వివిధ నిష్ణాతులచే ప్రసంగాలు, ఆధునిక సాంకేతికతపై ప్రసంగాలు రైతులు, వ్యాపారస్తులు, ఎగుమతిధార్లచే మార్కెటింగ్ అన్నుసదానం వంటి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఉద్యాన రంగంలో నూతన సాంకేతిక, రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లు వాతావరణ మార్పులు, మార్కెటింగ్ అంశాలపై ప్రధానంగా చర్చిస్తారని తెలిపారు. రైతులను శక్తిమంతులు చేయడం స్నుశపన్నులు చేయడం అనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన ఈ సదస్సుకి రైతులు హాజరై సాధవకాశన్ని వినియోగించుకోవాలని కోరుతున్నాము.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

కలికిరి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:



మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీలో ఇటీవల వివాహం జరిగిన నూతన వధూవరులను సోమవారం పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఆశీర్వదించారు. వధూవరుల రెండు కుటుంబాలు నల్లారి కుటుంబానికి వీర విధేయులు కావడంతో పాటు మర్రికుంటపల్లె పంచాయతీ సర్పంచ్ రెడ్డిరామ్ ఎమ్మెల్యే ఆదేశాలతో సర్పంచ్‌గా కొనసాగుతున్నారు. దీంతో సోమవారం సర్పంచ్ స్వగృహానికి ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డి చేరుకొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఉద్యోగ భద్రత సర్కులర్‌ను అమలు చేయాలి

పీలేరు ఏప్రిల్ 28 ప్రభాతవార్త :


రిలే నిరాహార దీక్ష చేపట్టిన ఆర్టీసీ ఉద్యోగులు

ఉద్యోగుల ఉద్యోగ భద్రత సర్కులర్ 1/20ఏ ని వెంటనే అమలు చేయాలని ఎన్ఎంయుఏ నాయకులు డిమాండ్ చేశారు. ఎన్ఎంయుఏ రాష్ట్రకమిటీ పిలుపు మేరకు సంఘం చీఫ్ అడ్వైజర్ డి. శంకర్ రెడ్డి సోమవారం పీలేరు ఆర్టీసీ డిపో వద్ద ఆర్టీసీ ఉద్యోగులు రిలే నిరాహార దీక్షను ప్రారంభించారు. మొదటిరోజు దీక్షలో ఏ ఆర్ చంద్ర, కె. రఘు, విఎస్ జయంతి, ఎంఏ రాధ, విపి కుమార్, ఎం. రవి, బి. ఆనంద, బిఎస్ శంకర, డి. సుధారాణి, పిఎస్ రాములు, ఆర్. ఈశ్వరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అక్రమ సస్పెన్షన్లు, అక్రమ రెన్యువల్స్ వెంటనే ఆపాలని, గత నాలుగేళ్లుగా ఆగిపోయిన ప్రమోషన్లను వెంటనే అమలు చేయాలి, గ్యారేజ్ ఉద్యోగుల ఆపరిస్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలని, మహిళా ఉద్యోగస్తులకు ప్రభుత్వ జీవో ప్రకారం పిల్లల సంరక్షణ సెలవులు మంజూరు చేయాలని, నాన్ ఆపరేషన్ ఉద్యోగుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఉద్యోగుల అనారోగ్య సెలవులకు పూర్తి జీతం చెల్లించాలని, ఎలక్ట్రికల్ బస్సులు ప్రభుత్వం లేదా సంస్థ ద్వారా మాత్రమే కొనుగోలు చేయాలని, ఈ హెచ్ ఎస్ స్థానంలో పాత వైద్య విధానాన్ని పునరుద్ధరించాలని మొదలగు డిమాండ్లతో ఆర్టీసీ కార్మికులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.

## మేడే కార్మిక దినోత్సవం ఘనంగా జరుపుకోవాలి

పీలేరు ఏప్రిల్ 28 ప్రభాతవార్త :


సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

మే నెల 1న మేడే అంతర్జాతీయ కార్మిక దినోత్సవం ఘనంగా జరుపుకోవాలని పీలేరు పంచాయతీ ఈవో వై గురుమోహన్, సర్పంచ్ హబీబ్ భాష పంచాయతీ కార్మికులకు పిలుపు నిచ్చారు. పీలేరు పంచాయతీ కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్మికులు, యూనియన్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఈవో గురు మోహన్ సర్పంచ్ హబీబ్ భాషలు మాట్లాడుతూ కార్మికుల శ్రమను రోజుల తరబడి దోచుకుంటున్న సమయంలో మేము మనుషులమే మా శక్తికి కూడా పరిమితులు ఉంటాయి. ఈ చాకిరీ మేము చేయలేమని పనిముట్లు కింద పడేసి ఎనిమిది గంటలు పని దినం కోసం పోరాడటం, చివరకు ప్రాణాలు సైతం తృణప్రాయంగా త్యజించడం కార్మిక వర్గ పోరాట పటిమకు నిదర్శనంగా నిలబడి తమ డిమాండ్ల కోసం ఎనిమిది గంటలు పని దినాలు కోరుతూ ఈ పోరాటం ద్వారా సాధించు కున్నారని 1886 మే 1న ప్రారంభమై నాలుగు రోజుల తర్వాత "హే మార్కెట్" వ్యవహారంలో ముగిసిన యునైటెడ్ స్టేట్స్ లో జరిగిన సార్వత్రిక సమ్మెను స్మరించుకోవడానికి అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ లేబర్ మే 1వ తేదీన ఎంచుకుందని అన్నారు. అంతర్జాతీయ మేడే కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మికులందరికి అడ్వాన్స్‌గా శుభాకాంక్షలు తెలుపుతూ, ఘనంగా కార్మిక దినోత్సవం జరుపుకోవాలని అలాగే ఆర్థికంగా సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు, వార్డు మెంబర్లు, కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు..

## పహల్గాం దారుణానికి కారణం క్రూరత్వమే

చాపాడు. ఏప్రిల్ 28. ప్రభాతవార్త..



పహల్గామ్ దారుణానికి కారణం క్రూర మనస్తత్వం కల యువకులు తయారు కావడమే అని అచలానంద ఆశ్రమ పీఠాధిపతి స్వామి విరజానంద తెలిపారు. సోమవారం అల్లాడుపల్లి శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం ఆర్యవైశ్య కళ్యాణ మండపము నందు సమరసత సేవా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో బాలవికాస కేంద్రాల వార్షికోత్సవమునకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా సంస్కారవంతమైన విద్యను అందించకపోవడంతో పాటు పిల్లల తల్లిదండ్రులు జాగ్రత్త వహించకపోవడంతో మతఛాందస్తవాదము, క్రూరత్వము వారిలో ఏర్పడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షులు లక్ష్మయ్య, ఎంఎల్ఎన్ ఇన్ఫ్రా డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ పెరుగు వీరనారాయణ యాదవ్, సర్పంచ్ గోసుల కిషోర్ కుమార్ రెడ్డి, దొంతు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట, బద్వేలు సబ్ జైలుల విజిట్

కడప లీగల్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:

ఏపీ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా.సి.యామిని సూచనల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబాఫక్రుద్దీన్ రాజంపేట, బద్వేలు సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్‌లను సోమవారం విజిట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన రిజిస్టర్లను పరిశీలించి అనంతరం ప్రసంగిస్తూ లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను తెలిపారు. జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయం, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం, ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. లీగల్ సర్వీసెస్ హెల్ప్‌లైన్ నెంబర్ 15100పై ప్రచారం నిర్వహించారు. ఏవైనా సమస్యలుంటే కమలాపురం, రాజంపేట, బద్వేలు మండల న్యాయ సమితిని, మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడపను సంప్రదించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట, బద్వేలు, సబ్ జైలు సూపరింటెండెంట్లు, ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటరీలు, ఖైదీలు తదితరులు పాల్గొన్నారు.

# పేద బడుగు ముస్లింల కోసమే వక్ఫ్ సవరణ చట్టం 2025



(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)
పేద బడుగు ముస్లింల కోసమే ప్రధాని నరేంద్ర మోడీ వక్ఫ్ సవరణ చట్టం 2025 తీసుకొచ్చినట్లు వక్తలు తెలిపారు. ఆదివారం రాజంపేట తోట కళ్యాణ మండపంలో వక్ఫ్ సవరణ చట్టం 2025 పైన అవగాహన సదస్సు కార్యక్రమం అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షులు సాయి లోకేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, బి జె పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు, రాష్ట్ర బి జె పి కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, జిల్లా ఇంచార్జ్ చంద్రమోళిలు మాట్లాడుతూ పేద బడుగు ముస్లిమ్స్ కు ఎంతో ఉపయోగపడే ఈ చట్టం గురించి అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా కొద్దిమంది చేతుల్లో ఈ భూమి పెట్టుకుని అనుభవిస్తున్నారు తప్ప, దేశంలో దాదాపు మైనారిటీలలోనే 31 శాతం మంది దిగువ దారిద్ర రేఖకు దిగువన ఉన్నారని, వారందరికీ ఈ ఫలాలు అందాలనే ఉద్దేశంతోనే ఈ సవరణ చట్టం తీసుకురావడం జరిగిందన్నారు. దేశంలో మూడవ అతిపెద్ద భూమి ఉన్న బోర్డు వక్ఫ్ బోర్డు అని అన్నారు. ఇప్పటివరకు సంవత్సరానికి 166 కోట్ల ఆదాయం చూపిస్తుందన్నారు. 2006లోనే సచార్ కమిటీ నివేదిక ప్రకారం దేశంలో దాదాపు లక్షల ఎకరాల భూమి ఉందని, దానిని సక్రమంగా వినియోగించుకుంటే 12000 కోట్ల రూపాయల సంవత్సరానికి ఆదాయం వస్తుందని, 2006లోనే సచార్ కమిటీ నివేదిక ఇవ్వడం జరిగిందన్నారు. మరి ఇప్పటికి 2025 కు ఇది దాదాపు 20 వేల కోట్ల పైన ఆదాయం వస్తున్న బోర్డు అని ఈ డబ్బు మొత్తం పేద ముస్లిం మహిళలకు, వితంతువులకు, పిల్లల చదువులకు, ఇతర వారి ఆర్థిక వెసులుబాటుకు ఎంతో ఉపయోగపడుతుందని ఈ చట్టం తీసుకొని వచ్చి దీంట్లో మైనారిటీలకు సంబంధించిన అన్ని వర్గాల వారిని సభ్యులుగా చేర్చి, ముఖ్యంగా మహిళలను కూడా సభ్యులుగా జరిగిందన్నారు. పేద ముస్లింల ఎదుగుదలకు ఇది ఎంతో ఉపయోగపడుతుందన్న ఉద్దేశంతో నరేంద్ర మోడీ చట్టం తీసుకొచ్చారని, దీనిని అందరూ సక్రమంగా వినియించుకోవాలన్నారు. కొద్దిమంది వ్యక్తులు చెప్పే తప్పుడు మాటలు సామాజిక మాధ్యంలో వచ్చేటి నమ్మొద్దని వారన్నారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు జిల్లా కన్వీనర్ ఎల్లంపల్లి ప్రశాంత్, పోకన్వీనర్ జ్యోతి, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు మహమ్మద్, మైనార్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు షబ్బీర్ అహ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి పి కృష్ణ, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ, వివిధ మండలాల నుంచి విచ్చేసిన మైనార్టీ మహిళలు బిజెపి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలో ప్రవేశాలకు పేద విద్యార్థులకు 25శాతం సీట్లు కేటాయింపు

రాయచోటి ఏప్రిల్ 28 ప్రభాతవార్త
అన్నమయ్య జిల్లాలో ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 సీట్లు కేటాయించడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ కే సుబ్రహ్మణ్యం ఒక ప్రకటనలో తెలియజేశారు. 2025 26 విద్యా సంవత్సరంలో ఒకటవ తరగతి కి అర్హులైన చిన్నారులను ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలలో చదువుకునే అవకాశం ప్రభుత్వం కల్పిస్తున్నది. ఐబి, సిఎస్సి సీబీఎస్ ఈ స్టేట్ సిలబస్ అమలవుతున్న ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలలో 25 శాతం సీట్లు కేటాయించాలని తెలియజేశారు. ఇందుకు గాను 2025 26 సంవత్సరానికి ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ విడుదల చేసింది.అన్నారుఈ నోటిఫికేషన్ రీ షెడ్యూల్ ప్రకారం ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల మేనేజ్మెంట్ వారు ఏప్రిల్ 30 తేదీ లోపల http://cse.ap.gov.in వెబ్ పోర్టల్లో తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. మే 2 నుంచి 19వ తేది వరకు అర్హులైన విద్యార్థుల తల్లిదండ్రులు http://cse.ap.gov.in వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలి. మే 20 నుంచి 24వ తేది వరకు గ్రామ సచివాలయం వార్డు సచివాలయం డేటా ద్వారా విద్యార్థి అడ్మిషన్ లకు అర్హతను నిర్ణయిస్తారు. మే 29న మొదటి రౌండ్ లాటరీ ఫలితాన్ని ప్రచురిస్తారు. ఎంపికైన విద్యార్థుల యొక్క అడ్మిషన్లను జూన్ 8న పాఠశాల ద్వారా ధ్రువీకరిస్తారు. జూన్ 11న రెండవ లాటరీ ఫలితాన్ని ప్రచురిస్తారు. జూన్ 18న ఎంపికైన విద్యార్థుల అడ్మిషన్లను ఆయా పాఠశాలల ద్వారా ధృవీకరిస్తారు.విద్యార్థులు దరఖాస్తు చేసుకునే సమయంలో వారి నివాసానికి ఒక కిలోమీటర్ పరిధిలోని వివిధ పాఠశాలలను ఎంపిక చేసుకునే వీలుంది. ఒక కిలోమీటర్ పరిధిలో వారు కోరుకున్న పాఠశాలలు లేకుంటే మూడు కిలోమీటర్ల పరిదిలో ఎంపిక చేసుకోవాలన్నారు. ప్రతికూలత గ్రూపులైన అనాథలు, హెచ్ఐవి ఎఫెక్టెడ్, దివ్యాంగుల వారికి 5 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్ టి లకు 4 శాతం, బీసీలు, మైనారిటీలు, ఇతరులకు 6 శాతం సీట్లు కేటాయిస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రూ.1,20,000 లు, పట్టణ ప్రాంతాల్లో రూ.1,44,000 ల ఆదాయానికి మించి ఉండకూడదు. అర్హులైన వారికి దరఖాస్తు విషయంలో గ్రామ సచివాలయం, వార్డు సచివాలయం లోని వెల్ఫేర్ అసిస్టెంట్స్ సహాయం చేస్తారు. అలాగే మండల విద్యాశాఖ కార్యాలయంలో, జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో దీనికి సంబంధించి హెల్ప్ డెస్క్ టోల్ ఫ్రీ నంబర్ 18004258599 సంప్రదించవచ్చు.

# సహాయ నిధి కింద చెక్కు పంపిణీ



బద్వేలు అర్బన్,ఏప్రిల్ 28, ప్రభాత వార్త
అట్లూరు మండలం కొండూరు గ్రామానికి చెందిన గొడుగునూరు కొండమ్మకు ముఖ్యమంత్రి సహాయనిధి క్రింద 2,76,547 రూపాయల చెక్కు మంజూరు అయ్యింది. ఈ చెక్కును బద్వేల్ నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు విజయమ్మ చేతుల మీదుగా కొండమ్మ కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కొండమ్మ కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రితో పాటు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ టిడిపి యువ నేతరి తీసిన రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అట్లూరు మండల పార్టీ అధ్యక్షులు పాపుదిప్పు మల్లికార్జున రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాన్ని అడ్డుకున్న పోలీసులు



పెండ్లిమర్రి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:
పెండ్లిమర్రి మండలం కొత్త గంగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బాల్య వివాహాన్ని పోలీసులు అడ్డుకున్నారు. పెండ్లిమర్రి ఎస్సై మధుసూదన్‌రెడ్డికి డయల్ 100 ద్వారా రాబడిన సమాచారం మేరకు కొత్త గంగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తమ్మిశెట్టి రమణ, ఈశ్వరమ్మ దంపతుల కుమార్తె పద్మావతి(16) బాలికను పెండ్లిమర్రి మండలం మిట్టమీదపల్లి గ్రామానికి చెందిన వల్లపు ఉత్తయ్య కుమారుడు రమేష్(26)కు ఇచ్చి మరో రెండు రోజుల్లో వివాహం చేస్తున్నారని సదరు వధువు వివాహ వయసు ఇంకా పూర్తి కాలేదని సమాచారం తెలుసుకొని ఇరువైపులా పెద్దలను పిలిపించి కౌన్సిలింగ్ చేయడం జరిగింది. మైనర్ బాలిక ఇంటర్ మొదటి సంవత్సరం పూర్తయినట్లు ఆమె చదువు ఆటంకం లేకుండా చూసుకోవాలని ఆమె మేజర్ అయిన తరువాత ఆమె ఇష్టం మేరకు వివాహం చేయాలని వధువు తల్లిదండ్రులకు మరియుబంధువులకు కౌన్సెలింగ్ చేసి పెండ్లిమర్రి మండల తహసీల్దార్ వద్ద బైండోవర్ చేయడం జరిగింది.

# బలోపేతం చేసేందుకు కృషి చేయండి

వేంపల్లె :ఏప్రిల్:28(ప్రభాత వార్త)
క్షేత్రస్థాయిలో బిజెపి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని ఎమ్మెల్సీ సోము వీర్రాజు సూచించారు. సోమవారం విజయవాడలోని ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జిల్లా కార్యదర్శి ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్, కార్యదర్శి అరకట వేముల హరి నారాయణ లు ఎమ్మెల్సీని సత్కరించారు. దేశ ప్రయోజనాలను, వికసిత భారత్ ని దృష్టిలో ఉంచుకుని ప్రధాని మోడీ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్సీ సూచించారన్నారు. ఏపి రాజధాని అమరావతి అభివృద్ధే ఎన్డీఏ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలియజేసినట్లు వారన్నారు. అలాగే వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై ముస్లిం సోదరులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉందని, ఈ చట్టం గురించి అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని ఎమ్మెల్సీ తెలిపారన్నారు.



# జీతాలు కోసం ఎంపిడిఓకు వినతిపత్రం



వేంపల్లె :ఏప్రిల్, 28(ప్రభాత వార్త)
గత రెండు నెలలుగా వేంపల్లె పంచాయతీ పరిధిలోని గ్రామ సచివాలయాల్లో పని చేస్తున్న సచివాలయ ఉద్యోగులకు జీతాలు అందలేదు. దీంతో సోమవారం ఎంపిడిఓ కుళాయమ్మకు సచివాలయ ఉద్యోగులు తమకు జీతాలు మంజూరు చేయాలని వినతి అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయ ఉద్యోగులు మాట్లాడుతూ వేంపల్లె పంచాయతీ పరిధిలోని 8 గ్రామ సచివాలయాల్లో 60 మంది సిబ్బంది ఆయా విభాగాల్లో పని చేస్తున్నారని చెప్పారు. గ్రామ సచివాలయాల్లో పని చేస్తున్న ఉద్యోగులకు వేంపల్లె పంచాయతీ కార్యదర్శి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో జీతాలు వచ్చేవని కాని ఇటీవల ఇఓ సుబ్బారెడ్డిని ఉన్నతాధికారులు సస్పెండ్ చేయడం జరిగిందని చెప్పారు. ఇఓ సస్పెండ్ కావడం వలన సచివాలయాల్లో పని చేస్తున్న 60 మందికి రెండు నెలలు నుండి జీతాలు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. జీతాలు కోసం ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి రాక పోవడంతో మా జీతాలు కూడ నిలిచి పోయాయని సచివాలయ ఉద్యోగులు వాపోయారు. జీతాలు మంజూరు కాక పోవడంతో ఇంటి ఖర్చులకు కూడా డబ్బులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పారు. గతంలో కూడ జీతాల విషయంపై ఎంపిడిఓకు విన్నవించడం జరిగిందని చెప్పారు. జీతాలు మంజూరుపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి జీతాలు మంజూరు చేయాలని కోరారు. జిల్లా అధికారులు జీతాలు విషయంపై నివేదిక పంపి సచివాలయ ఉద్యోగులకు జీతాలు మంజూరు అయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వినతిపత్రం ఇచ్చే కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ముగిసిన శిక్షణ కార్యక్రమం



బద్వేల్ అర్బన్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త
రాష్ట్రీయ సేవిక సమితి కడప జిల్లా ప్రారంభిక వర్గ బద్వేల్ మండలం నంది పల్లె లోని శ్రీ విశ్వశాంతి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిర్వహించడం జరిగింది.24 తేదీ నుండి 28 వరకు ఐదు రోజులపాటు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా నలువైపుల నుండి 125 మంది మహిళలు పాల్గొనడం జరిగినది. సోమవారం జరిగిన సమరోప్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బ్రహ్మంగారిమఠంలోని అచలానంద ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ విరజానంద స్వామీజీ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ మహిళలలో వచ్చే చైతన్యం దేశానికి శ్రీ రామరక్షగా మారుతుందని ఒక మహిళ చైతన్యమైతే కుటుంబ సభ్యులందరూ చైతన్యవంతులవుతారని మహాభారతంలో ఒక మహిళకు జరిగిన అవమానాన్ని చూస్తూ నిలువరించలేకపోయిన మహామహులు చివరకు అధోగతి పాలయ్యారని తెలిపార్దు ఇటీవల బాంగ్లాదేశ్ లో కాశ్మీర్లో జరిగిన దాడులు కేవలం హిందూ సమాజం మీద జరిగిన దాడిగా వారు అభివర్ణించారు. ఈ శిక్షణా శిబిరంలో పాల్గొన్న ప్రతి మహిళ ఒక శక్తిగా రూపాంతరం చెందిందని తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లా కార్యవాహ మాధవి, బద్వేలు సేవికా సంతి కార్యకర్తలు ధనలక్ష్మి, కవిత నిర్వహించారు ఈ శిబిరంలో భాగంగా ఉదయం శిక్షణ శిబిరంలో పాల్గొన్న సేవికల ద్వారా పదసంచలనం నంది పల్లె గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ ఖండ సంఘచాలక్ రామకోటి రాజు, కార్యకర్తలు పల్లెం శెట్టి శ్రీనివాసులు, వేణుగోపాల్ రెడ్డి, తిరుమలరెడ్డి, సంజీవరెడ్డి, రామకృష్ణ సేవా సమితి అంకయ్య, బద్దెని పీఠం అధ్యక్షుడు సాంబశివ రెడ్డి సరస్వతీ విద్యా మందిర్ కార్యదర్శి పెద్ది సుధాకర్ , విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు పెరుగు వెంకటయ్య, పత్తిపాటి నరసింహులు మరియ హిందూ బంధువులుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# బాల్యవిహాలు చట్టరీత్యా నేరం



మైదుకూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:
అక్షయ తృతీయ పురస్కరించుకొని బాల్య వివాహాలు జరిగే అవకాశాలు ఉన్నందున మైదుకూరు మండల పరిధిలో బాల్య వివాహాలు నిర్మిలించుటకు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మైదుకూరు ఆఫీస్ నందు సిడిపిఓ ఎస్ శ్రీదేవి ఆధ్వర్యంలో మైదుకూరు మండల పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో సిడిపిఓ మాట్లాడుతూ బాల్యవహాల నిర్మూలనకై ప్రజలలో అవగాహన కలిగించి ఎవరి పరిధిలో అయినా బాల్య వివాహాలు జరిగే అవకాశం ఉన్నచో వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి కానీ సూపర్ వైజార్ లేదా సిడిపిఓ ఆఫీసుకు కానీ సమాచారం అందించాలని తెలిపారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరము గనుక బాల్య వివాహాలు జరిపించు వారు అందరూ శిక్షాహర్హులని వారి మీద కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు భారతి, ప్రశాంతి, శ్రీదేవి, రమాదేవి, మరియు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మిట్స్‌లో జాతీయస్థాయి హేకతన్ ఇంపార్టెన్స్

కురబలకోట ఏప్రిల్ 28 ప్రభాతవార్త



మిట్స్ కళాశాలలో సోమవారం కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో గ్రిక్స్ ఫర్ ఈచ్ సహకారంతో కళాశాల ప్రాంగణంలో 24 గంటల జాతీయస్థాయి ఇంటర్ ఇన్స్టిట్యూషనల్ హేకతన్ ఇంపార్సిడ్స్ విజయవంతంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి యువరాజ్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటిలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్ హెల్త్ కేర్ ఆగ్రో టెక్ స్మార్ట్ సిటీస్ స్టస్టైనర్లిటీ ఎన్విరాన్మెంట్ మరియు స్టూడెంట్ ఇన్నోవేషన్ వంటి కీలక అంశాలపై విద్యార్థులు దృష్టి సారిస్తారని ఆయన తెలిపారు పోటీలలో విజేత జట్లకు నగదు బహుమతులను అందజేశారు సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల మొదటి బహుమతి 25000 మిట్స్ కు రెండవ బహుమతి 20000 ఎస్ వి సెట్ మూడవ బహుమతి 15000 స్వాడ్యు నాలుగవ బహుమతి 10000 మిట్స్ మైల్స్ వర్క్ 5000 రూపాయలు ఐదవ బహుమతి కింద పొందినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించిన మిట్స్ సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్ విజయభాస్కర్ చౌదరి కీర్తి నాదేండ్లకు హృదయపూర్వక కృతజ్ఞతలను తెలిపారు.

## ఉచిత కుట్టుమిషన్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే



కమలాపురం ఏప్రిల్ 28 ప్రభాతవార్త
నగర పంచాయతీ పరిధిలోని రెండవ సచివాలయం పరిధిలో ఏర్పాటు చేసిన బీసీ మహిళల కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఎమ్మెల్యే పుత్ర కృష్ణ చైతన్ రెడ్డి ప్రారంభించారు ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలలు బిసి కార్పొరేషన్ వారికి దాదాపు 600 మంది అప్లికేషన్ పెట్టుకోగ వారిలో మొదటి విడతగా140 మందికి ట్రె నింగ్ ఇస్తున్నారు.ఉదయం షిఫ్ట్ లో 70 మందికి మధ్యాహన్నం షిఫ్ట్ లో మరో 70 మందికి ట్రె నింగ్ ఇస్తున్నారు. విరందరికి ట్రె నింగ్ పీరియడ్ ముగియగానే ఉచితంగా కుట్టు మిషన్ ఇస్తారని ఆయన అన్నారు ఇలాంటివి మహిళలకు చేయూత నిస్తూ ఉపాధి కి పెద్ద పీట వేసింది తెలుగుదేశం ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు నిధులు ఇస్తూ కుటుంబం లో చిన్న వ్యాపారాలు చేసుకునేలా మహిళలకు అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్, తెలుగుదేశం నాయకులు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పరిష్కార వేదికకు పోటెత్తిన వినతులు

## సమస్యల పరిష్కారానికి సబ్ కలెక్టర్ ఆదేశం



వినతి పత్రాన్ని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ వైఖోమ్ నైదియాదేవి

రాజంపేట అర్బన్ ఏప్రిల్ 29 ప్రభాతవార్త
ప్రజా పరిష్కార వేదికకు సోమవారం వినతులు పోటెత్తాయి. సబ్ కలెక్టర్ వైఖోమ్ నైదియాదేవి బాధితుల వినతులను ఓపికగా పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి భరోసా ఇచ్చారు. డివిజన్లో 41 మంది బాధితులు కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాలు అందజేశారు. ఆయా మండలాల తాసిల్దార్లకు సమస్యలు పరిష్కరించాలని ఆమె ఆదేశించారు. డివిజన్ స్థాయిలోని సమస్యలను తాను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. రాజంపేట, పుల్లంపేట, ఓబులవారిపల్లె, రైల్వేకోడూరు, చిట్వేలు పెనగలూరు, నందలూరు మండలాల నుంచి బాధితులు తరలివచ్చారు. వివిధ శాఖల అధికారులు కూడా ప్రజా పరిష్కార వేదికలో పాల్గొన్నారు.

# ఐదుచోట్ల అరబిందో వారి చలివేంద్రాలు

పీలేరు ఏప్రిల్ 28 ప్రభాతవార్త :



చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

పీలేరు అరబిందో ఫార్మా ఫౌండేషన్ మరియు మహిళా అభివృద్ధి సొసైటీ వారి ఆధ్వర్యంలో ఐదు చోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. పట్టణంలోని సబ్ రిజిస్టార్ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి, గ్రామపంచాయతీ కార్యాలయం, రైతు మార్కెట్ యార్డ్, నాలుగు రోడ్ల కూడలి పోలీస్ చెక్పోస్ట్ దగ్గర మొత్తం ఐదుచోట్ల ఏర్పాటు చేయడం జరిగింది. సబ్ రిజిస్ట్రారు కార్యాలయం దగ్గర సబ్ రిజిస్ట్రారు శివకుమారి ప్రారంభించారు. వేసవికాలం ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని, ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఏపీ మాస్ ప్రాజెక్టు మేనేజర్ డాక్టర్ భార్గవి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈవో ప్రత్యూష,పూజిత, శ్రీనివాసులు రఫీ పాల్గొన్నారు.

# భార్యను చదువు మానేయమనడం క్రూరత్వమే

(మధ్యప్రదేశ్ హైకోర్టు తీర్పు)

బద్వేలు లీగల్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :
భార్యను బలవంతం చేసి అర్ధాంతరంగా చదువును మానేయమనడం క్రూరత్వం క్రిందికే వస్తుందని మధ్యప్రదేశ్ హైకోర్టు ఓ తీర్పును వెలువరించింది. భార్య చదువు సజావుగా కొనసాగించకుండా పరిస్థితులను సృష్టించడం అనేది ఆమె ఆశలను, కలలను నాశనం చేయడమేనని తెలిపింది. తన జీవితాన్ని మెరుగుపరుచుకోవాలనే శ్రద్ధ లేని వ్యక్తితో కలిసి జీవించాలని ఆమెను నిర్బంధించడం మానసిక క్రూరత్వమే అవుతుందని ధర్మాసనం పేర్కొనింది. సదరు దంపతులు ఇద్దరికి విడాకులు మంజూరు చేయడానికి ఈ కారణం చాలని పేర్కొంటూ హిందూ వివాహ చట్ట ప్రకారం వారికి విడాకులను కోర్టు మంజూరు చేసింది.

# పారిశుధ్య నిర్వహణకు చర్యలు చేపట్టండి

ఎమ్మెల్యే షాజహాన్ భాష



బెంగళూరు బస్టాండ్ లో పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

మదనపల్లి ఏప్రిల్ 28 ప్రభావతవార్త
పట్టణంలో పారిశుధ్య నిర్వహణకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే షాజహార్ భాష తెలిపారు. సోమవారం బెంగళూరు బస్టాండ్‌లో మురుగునీరు రోడ్లపైకి వస్తున్నదని స్థానికులు తెలపడంతో ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడ మురుగునీరు రోడ్లపైకి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నూతనంగా మురుగునీటి కాలవల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు పనిచేయాలన్నారు. అనంతరం కోటబడి హై స్కూల్ వద్ద ప్రహరీ గోడ కూలిన ప్రాంతాన్ని పరిశీలించారు. వెంటనే ప్రహరీ గోడ నిర్మాణ పనులు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే నివాసం వద్ద ప్రజల నుంచి వచ్చిన సమస్యల పట్ల అర్జీలను స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకునే విధంగా అధికారులను ఆదేశించారు.

# ఉచిత టైలరింగ్ శిక్షణతో స్వయం ఉపాధి

- మంత్రి సతీమణి మండిపల్లి హరితమ్మ



గాలివీడు, ఏప్రిల్ 28(ప్రభాతవార్త):
ఉచిత టైలరింగ్ శిక్షణతో మహిళలకు స్వయం ఉపాధి లభిస్తుందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సతీమణి హరితమ్మ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక గాలివీడు-2 సచివాలయంలో ఉచిత టైలరింగ్ శిక్షణా కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళల భవిష్యత్తుపై భరోసా కలిగించేలా రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా అనేక పథకాలను ప్రవేశపెట్టడం శుభపరిణామం అన్నారు. మహిళలు కుట్టు శిక్షణలో నైపుణ్యం పొంది ఆర్థికాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. 90 రోజుల పాటు నిర్వహించే ఈ శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని, ప్రభుత్వం అందించే ఉచిత కుట్టుమిషన్లను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జవహర్‌బాబు, స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి కళాశాలలో వీడ్కోలు కార్యక్రమం



రాయచోటి ఏప్రిల్ 28 ప్రభాతవార్త
అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో పాలిటెక్నిక్ చివరి సంవత్సరం ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ ,సివిల్ ఇంజనీరింగ్ మరియు మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు సోమవారం నాడు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ లీ.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్, సివిల్ మరియు మెకానికల్ రంగం అత్యధికులకు ఉపాధి కనిపిస్తున్నదని ప్రభుత్వ రంగ సంస్థలైన ఆల్ ఇండియా రేడియో, రైల్వే శాఖ ,హాల్ ,ఎన్ టి పి సి, ఆయిల్ ఇండియా కార్పొరేషన్ వంటి ప్రభుత్వ సంస్థలతో పాటు డ్రోన్ మరియు మానవ రహిత విమాన రంగంలో పరిశోధనల ఫలితాలతో అత్యధికులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయని వివరించారు. సాఫ్ట్వేర్ రంగంలో మిషన్ లెర్నింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి రంగాలలో పట్టు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు అత్యధిక డిమాండ్ ఉందని మరియు సాఫ్ట్వేర్ రంగములో టెక్నాలజీని పునశ్చరణ చేసుకుంటూ ఉన్నత స్థానానికి చేరుకోవాలని సూచించారు. ప్రస్తుతం మెకానికల్ మరియు సివిల్ రంగంలో అభ్యర్థుల కొరత చాలా ఎక్కువగా ఉందని కావున మెకానికల్ ,సివిల్ ఇంజనీరింగ్ అభ్యర్థులు ఉపాధిని సులభంగా పొందవచ్చు అని వివరించారు. విద్యార్థినీ విద్యార్థులు కళాశాల ఆలమ్ని అసోసియేషన్ లో భాగస్వాములై జూనియర్ విద్యార్థులకు అన్ని విధాలా సలహాలు సూచనలు ఇస్తూ కళాశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఒకరికొకరు వీడ్కోలు పలుకుతూ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ, పాలిటెక్నిక్ విభాగాధిపతి వి. ప్రతాప రావు వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ క్యాండిల్ ర్యాలీ

కురబలకోట ఏప్రిల్ 28 ప్రభాతవార్త
పహల్గాం ఉగ్రవాదులు దాడిని ఖండిస్తూ సోమవారం విశ్వం పాఠశాల ఉపాధ్యాయులు కామ విద్యార్థులు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రోజులిన్ ప్రియా మాట్లాడుతూ ఉగ్రవాదులు దాడిని ఖండిస్తూ ఆత్మకు శాంతి కలగాలని కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ప్రశాంతంగా ఉన్నచోట రక్తపాతంతో కల్లోలం సృష్టించి దేశవ్యాప్తంగా కాకుండా యావత్ ప్రపంచం ఈ చర్యలను ఖండిస్తోందని ఆమె తెలిపారు ఉగ్రవాదంపై జరిగే ఈ పోరులో దేశ ప్రజలందరూ ఐకమత్యంతో పోరాడి ఉగ్రవాదాన్ని అంతం చేయాలని విశ్వం విద్యాసంస్థల చైర్మన్ ఎం ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

